జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 9 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక :17 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమాంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED


గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# పట్నం వద్దని పల్లెకే ఓటు





- రేపటితో సర్ ఎన్యూమరేషన్ ఫారాల గడువు ముగింపు
- 3.38 కోట్ల మంది ఓటర్లలో ఫారాలు ఇచ్చింది 2.64 కోట్ల మందే..
- ఫారాలు తిరిగి ఇవ్వనివారు 5,07,908 మంది
- బీఎల్‌వోల దగ్గరే ఉండిపోయిన ఫారాలు 69 లక్షలు
- వీరంతా గైర్హాజరు, వలస, డూప్లికేట్, డెడ్ ఓటర్లుగా నిర్ధారణ
- వీరి పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగించే అవకాశం
- హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డిలో వరుసగా 36%, 35%, 32% ఓట్ల తొలగింపు!
- 57,01,678 మంది ఓటర్ల వివరాల్లో తేడాలు.. వీరందరికీ త్వరలో నోటీసులు

హైదరాబాద్

రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)--2026 ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. కార్యక్రమంలో భాగంగా పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ)కు సమర్పించడానికి గడువు సోమవారంతో ముగియనుంది. ఇప్పటికే రెండు పర్యాయాలు గడువు పెంచగా, మరోసారి పెంచే అవకాశం లేదని అధికారవర్గాలు స్పష్టం చేశాయి. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుండగా, క్షేత్రస్థాయిలో 2,69,19,026 మంది ఓటర్లు మాత్రమే ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్నారు. అందులో ఇప్పటివరకు 2,64,11,118 మంది (78.08%) తమ ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి సమర్పించడంతో వాటి డిజిటలైజేషన్ సైతం పూర్తయింది. ఫారాలు తీసుకున్న ఓటర్లలో మరో 5,07,908 మంది (1.5%) ఓటర్లు ఇంకా వాటిని బీఎల్ఓలకు తిరిగి సమర్పించలేదు. వాటిలో అధిక శాతం ఫారాలు తిరిగి వచ్చే అవకాశం లేదు. ఎందుకంటే, రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండి, రెండు చోట్లా ఫారాలు తీసుకున్న ఓటర్లు ఒకేచోట వాటిని సమర్పిస్తున్నారు. మరో చోటుకు సంబంధించిన ఫారాన్ని తమ వద్దే ఉంచుకుంటున్నారు. ఇక 69,07,422 మంది ఓటర్ల (20.42శాతం) నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించలేమని ఎన్నికల యంత్రాంగం నిర్ధారణకు వచ్చింది. వాస్తవానికి వీరందరూ గైర్హాజరులో ఉండటం/అందుబాటులో లేకపోవడం, వలసవెళ్లడం, డూప్లికేట్ ఓటు కలిగి ఉండటం, మరణించడం(ఏఎస్‌డీడీ) వంటి కారణాలతో తమ ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకోలేకపోయారు.

## ప్రజల హక్కుల కోసం ఐక్యంగా పోరాటం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో "పర్యావరణ ఉద్యానవనం" పేరుతో డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు ఆర్టీ నంబర్ 641 ను వెంటనే రద్దు చేయాలని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ ఉత్తర్వును రద్దు చేయాలనే డిమాండ్‌తో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశాయి. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 11 మంగళవారం కొత్తూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద మొదటి దశగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. కొత్తూరు పత్రికా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సిద్ధాపూర్‌లో పారిశ్రామిక ఉద్యానవనం కోసం భూసేకరణ చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భూములను చెత్త డంపింగ్ యార్డు కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయించడం దారుణమని అన్నారు.

## కూకట్‌పల్లి అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేయాలి



కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా పోరాడదామని, ప్రస్తుతం కూకట్‌పల్లి అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తాను కోరినట్లు తెలిపారు. కూకట్‌పల్లి వసంత్‌నగర్ డివిజన్‌లోని ఎస్ ఎం ఆర్, విశ్వంభర కాలనీల్లో నియోజకవర్గ నాయకులు

## ఆ బ్రిడ్జ్ కథ మూన్నాళ్ళ ముచ్చటేనా !



- రూ. కోటి 26 లక్షల ప్రజాధనం.. రెండు నెలలకే పనుల ప్రశ్నార్థకం!
- కొందుర్గు మండలంలో వెక్కిరిస్తున్న వంతెన నిర్మాణ నాణ్యత
- నెర్రెలు చాచిన సిమెంట్ రోడ్డు.. కుంగిపోయిన అప్రోచ్ మార్గంలి
- రక్షణ గోడల కరువు.. ప్రజల ప్రాణాలు గుప్పిట్లో
- నాసిరకం పనులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్

# హెచ్ఎంటి నగర్, నాచారం డివిజన్ల అభివృద్ధి పనులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమీక్ష

**ఉప్పల్,ఆగస్ట్ 8,(ప్రజాజ్యోతి):** హెచ్ఎంటి నగర్, నాచారం డివిజన్లలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ జోన్ ఎస్.ఈ. రమేష్ బాబుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులకు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.



మంజూరైన అభివృద్ధి పనుల వివరాలు:

1. రూ.3.70 కోట్ల వ్యయంతో సాయిబాబా గుడి, రాఘవేంద్ర నగర్ నుండి ఇందిరానగర్ సిల్ట్ చాంబర్ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం.
2. రూ.65 లక్షల వ్యయంతో భవాని నగర్ మెయిన్ రోడ్డులో ఆంజనేయ స్వామి గుడి నుండి పెద్దనాల వరకు 600 మి.మీ. వ్యాసం గల డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం.
3. రూ.40 లక్షల వ్యయంతో ఎరుకల బస్తీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం ఎరుకల బస్తీ నుండి పెద్దనాల వరకు 450 మి.మీ. వ్యాసం గల డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం.
4. రూ.15 లక్షల వ్యయంతో సరస్వతీ నగర్ పార్కు మరియు సెయింట్ పీటర్స్ స్కూల్ పక్కన ఉన్న పార్కు స్థలంలో రెండు ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు.
5. రూ.15 లక్షల వ్యయంతో అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశానవాటికలో పెండింగ్ అభివృద్ధి పనుల పూర్తి.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లోని మినీ ట్యాంక్ వద్ద పండుగ సాయన్న జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథి మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,

**ఉప్పల్,ఆగస్టు8,(ప్రజాజ్యోతి):** తెలంగాణ బంధుక్ ప్రజావీరుడు పాలమూరు ముద్దుబిడ్డ, పండుగ సాయన్న జయంతిని రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ, పండుగ సాయన్న. కలలు కన్నా రాజ్యాధికారాన్ని బీసీలు సాధించాలని, ఆయన పోరాటం కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం జరిగిన పోరాటమని పేర్కొన్నారు.



ఆనాటి నిజాం నిరంకుశ పాలనను ప్రశ్నిస్తూ బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నించాడని, అంతేకాకుండా ఆయన కన్నా కలలు నిజం చేయవలసిన సమయము ఆసన్నమైనదని, బహుజనులు అందరూ ఏకమైతే రాజ్యాధికారం సాధించవచ్చునని పేర్కొనడం జరిగింది. పండుగ సాయన్న ఆనాడు భూస్వాములను దోచుకొని ఆ సొమ్మును పేద ప్రజలకు పంచాడని, నేటి యువత పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలని ఈ కార్యక్రమంలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం నాయకులు కొంపల్లి ఉపేందర్, పీసరి శంకర్, సురేష్, లింగం, ప్రవీణ్ కుమార్, మనోజ్ కుమార్, దినేష్, నరేందర్, శ్రీనివాస్, కృష్ణ, ధర్మేందర్, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, బిజెపి నాయకులు మహంకాళి లక్ష్మణ్, గోపాల్ గౌడ్, ఇటికాల ఇటికాల వెంకటేశం, జగన్ యాదవ్ తాళ్ల బాలకృష్ణ, రేపూరి నరసింహ, ఉపేందర్ యాదవ్, మైసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొడ్డుపల్లి ఆనంద్ సురేష్, పాల్గొనడం జరిగింది.

# సిఆర్ ఫౌండేషన్ లో మావేరిక్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి,ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ సి.ఆర్. ఫౌండేషన్‌లో సి.ఆర్.పాలీ క్లినిక్, రోటరీ ప్రొలిఫిక్స్ దయాగ్నస్టిక్ సెంటర్,ఐడిపిడీ తెలంగాణ ఁ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ ఆధ్వర్యంలో ఉచిత బహుళ వైద్య శిబిరం.సి.ఆర్. పాలీ క్లినిక్, రోటరీ ప్రొలిఫిక్స్ దయాగ్నస్టిక్ సెంటర్, ఐడిపిడీ తెలంగాణ,రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ సంయుక్తంగా సి.ఆర్. ఫౌండేషన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ శిబిరంలో సమీప,దూర ప్రాంతాల నుండి వచ్చిన 153 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించబడ్డాయి.ప్రత్యేక వైద్య సేవలు...ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.పద్మశ్రీ ప్రొఫెసర్ డా. ప్రసాద్ రావు,చైర్మన్ సి.ఆర్.పాలీ క్లినిక్,హృదయ సంబంధిత సేవలు,జనరల్ సర్జన్ డా. కె. సత్యన్నారాయణ,తాటిపాక ఆంధ్ర ప్రదేశ్,డా.కె. రజని,డైరెక్టర్ సి.ఆర్.పాలీ క్లినిక్; డా. రాఘవేంద్రరావు రావు,జనరల్ ఫిజిషియన్, డా. సి.అరుణ, గైనకాలజిస్ట్,డా.రహీల్,ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ (ఒస్మానియా జనరల్ హాస్పిటల్),డా. ఎం.భరత్ కుమార్,రేడియాలజిస్ట్...డా.జి. అజయ్,డా.ప్రశాంతి,డా.తహ్సీనా, డెంటిస్టులు,డా. సి.పవన్ కుమార్,జనరల్ ఫిజీషియన్; రమణ రెడ్డి ఁ రాధికా రెడ్డి, ఆక్యుపంక్చర్ థెరపిస్టులు; డా.తేజ, ఫిజియోథెరపిస్టు,డా.గోపాలకృష్ణ హోమియోపతి నిపుణులు,ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వైద్య బృందం కూడా ఉచిత సేవలు అందించారు.సి.ఆర్. పాలీ క్లినిక్ సిబ్బంది రోటరీ క్లబ్ హైదరాబాద్ మావెరిక్స్ సభ్యులు మరియు వాలంటీర్లు శిబిరం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేశారు.డా. కె. రజని (డైరెక్టర్, సి.ఆర్. పాలీ క్లినిక్) వైద్యులందరికీ వారి విలువైన సమయం మరియు సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే వైద్యులకు, పాలిక్లినిక్ సిబ్బందికి వాలంటీర్లకు,డి. శ్రీనివాస రావు (సి ఆర్ పాలిక్లినిక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ),కె.విజయలక్ష్మి (సి.ఓ.ఓ, సి.ఆర్. పాలీ క్లినిక్) వైద్యులు, సిబ్బంది,రోటరీ క్లబ్ వాలంటీర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సీఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు,రోటరీ క్లబ్ హైదరాబాద్ మ్యావరిక్స్ ప్రెసిడెంట్ కంభంపాటి అజయ్ కుమార్,నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్ కమిటీ సభ్యులు దేవేందర్రావు,సుబ్బరామన్ , వృద్ధాశ్రమ వాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# హాఫీజ్ పేట్ డివిజన్ లో హర్ ఘర్ తిరంగా అభియాన్ సన్నాహక సమావేశం

**శేరిలింగంపల్లి,ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ లో,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ అధ్యక్షతన నిర్వహించిన హర్ ఘర్ తిరంగా సన్నాహక సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,హర్ ఘర్ తిరంగా కన్వీనర్,డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి మాట్లాడుతూ...ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి బూత్, ప్రతి ఇంటి వరకు విజయవంతంగా తీసుకెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు,ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు,డివిజన్ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు పూర్తి బాధ్యతతో కార్యక్రమాలను చేపట్టాలని పలు ముఖ్య సూచనలు చేశారు,ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్,రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు రవి గౌడ్,బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆళ్ల వరప్రసాద్,బీజేపీ సీనియర్ నాయకురాలు పార్వతి,బీజేపీ నాయకులు పవన్ ,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మారేళ్ల వెంకటేశ్వర్లు,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో,రాజు యాదవ్, డివిజన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలా,డివిజన్ బీజేపీ కార్యదర్శి చుక్క శ్రీను, సుబ్బారావు,బీజేవైఎం డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, డివిజన్ బీజేపీ నాయకులు మోహన్ ముదిరాజ్, నవీన్, రామచంద్ర యాదవ్,శేఖర్ ముదిరాజ్,రాంరెడ్డి,అశోక్ ముదిరాజ్,స్వామి , సాయి నాయక్,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.




# చిల్కానగర్ డివిజన్లో 51 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు

### ఎం ఎం సి అధికారులతో కలిసి పర్యవేక్షించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

### మాట ఇచ్చా పని పూర్తి చేయించి చూపించా బన్నాల


### ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పరుగులు పెడుతున్న చిల్కానగర్ అభివృద్ధి బన్నాల

**ఉప్పల్,ఆగస్ట్ 8,(ప్రజాజ్యోతి):** చిల్కానగర్ మార్ల మైసమ్మ ఆలయ పెద్ద మస్జిద్ చుట్టుపక్కల ప్రాంతాలలో 51 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ వచ్చేవారం బోనాల పండుగను దృష్టిలో పెట్టుకొని సీసీ రోడ్డు పనులను త్వరత గతిన పూర్తి చేయాలని బోనాల పండుగకు అక్కా చెల్లెళ్ల కు బోనం ఎత్తుకొని వెళ్లే సమయాన ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ ని వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ ని ఆదేశించడం జరిగింది, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మిగతా రోడ్లను కూడా దశలవారీగా పూర్తి చేస్తానని అన్నారు,చిల్కానగర్ పెద్ద మస్జిద్ అధ్యక్షులు యూసుఫ్ భాయ్ వారి కమిటీ సభ్యులు ఎండీ హనీఫ్, ఎండీ షఫీ, ఎండీ ఫరీద్ మొదలగువారు ప్రవీణ్ ముదిరాజ్ ను శాలువాతో సత్కరించి నూతన మస్జిద్ నిర్మాణం పూర్తయ్యేలోపు నూతన సీసీ రోడ్డు వేయిస్తా అని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారంగా నూతన సీసీ రోడ్డు ని మస్జిద్ నిర్మాణం కంటే ముందే పూర్తి చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రవీణ్ ముదిరాజ్ ను శాలువాతో సత్కరించారు,కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్ , మాస శేఖర్, ఇందునూరి రవీందర్ గౌడ్, సకినాల చందు, పెద్ద మస్జిద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హోప్ ఫౌండేషన్ పేటిందే సేవ చేయడానికి కొండ విజయ్ కుమార్





**శేరిలింగంపల్లి,ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 196వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు.ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 3200 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా హోప్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ...తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆకలితో ఉన్నవారికి కడుపునిండా అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడలో తనకు ఎంతో సంతృప్తినిస్తుంది అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తానాని హోప్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో దర్పణ్ ఫర్నిషింగ్స్ 10వ స్టోర్ ప్రారంభం



**హైదరాబాద్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ హోమ్ ఫర్నిషింగ్ బ్రాండ్ దర్పణ్ ఫర్నిషింగ్స్ మియాపూర్‌లోని యూనిస్పేస్ లో 10వ స్టోర్‌ను అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎండీ అశ్విన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించినట్లు దర్పణ్ ఫర్నిషింగ్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సులేమాన్ హిరానీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ 25 ఏళ్ల ప్రస్థానంలో 10వ స్టోర్ ప్రారంభం కీలక మైలురాయని అన్నారు. వచ్చే నెలలో తెల్లాపూర్‌లో 11వ స్టోర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. డిజైన్ కన్సల్టేషన్, డోర్‌స్టెప్ సర్వీసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 2001లో ప్రారంభమైన దర్పణ్ ఫర్నిషింగ్స్ ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 స్టోర్లతో 2.5 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలందిస్తోందని చెప్పారు. 'బ్రింగింగ్ హోమ్స్ అలైవ్' నినాదంతో హోమ్ ఫర్నిషింగ్ రంగంలో విస్తరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్టు, ఇంటీరియర్ డిజైనర్లు, పరిశ్రమ భాగస్వాములు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీ

**హైదరాబాద్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజనారాయణ ముదిరాజ్, పాతబస్తీ అధ్యక్షుడు ఉత్తం కొఠారి ఆధ్వర్యంలో పాతబస్తీలోని గీతా హై స్కూల్ గ్రౌండ్స్‌లో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్ డా.అక్తర్ అలీ హాజరై స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలు, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్తర్ షరీఫ్, డి.ఆర్.ప్రభాకర్ రావు, వెంకట్, రమాదేవి, రమణ, గోవింద్, గజేంద్ర సింగ్, పి.సిద్దేశ్వర ముదిరాజ్, జి.వేణుగోపాల్, మహమ్మద్ షాహిద్ అలీ, ఆర్.కిరణ్ కుమార్, జావిద్ అలీ పాల్గొన్నారు.



# మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ బీజేపీ అధ్యక్షుడిగా గిరివర్ధన్ రెడ్డి నియామకం

**నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన కాంచి మహేందర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా గిరివర్ధన్ రెడ్డి నియమితులైన సందర్భంగా ఆయన నివాసంలో అభినందన కార్యక్రమం జరిగింది. బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు గిరివర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గిరివర్ధన్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. పార్టీ కండువా కప్పి సత్కరించి, ఆయన నాయకత్వంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో నూతన అధ్యక్షుడి నాయకత్వం కీలకంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ప్రజా సమస్యలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గిరివర్ధన్ రెడ్డి నాయకత్వంలో పార్టీకి మరింత ఉత్సాహం, కొత్త దిశ లభిస్తుందని బీజేపీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశాయి. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థాగతంగా బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్‌తో పాటు డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు పరస్పరం చర్చించుకున్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

నూతన బాధ్యతలు స్వీకరించిన గిరివర్ధన్ రెడ్డికి పార్టీ శ్రేణుల నుంచి వెల్లువెత్తిన అభినందనలు బీజేపీ కార్యకర్తల్లో నూతన



ఉత్సాహాన్ని నింపాయి. మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ పరిధిలో పార్టీని మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా పలారం బండి ఊరేగింపు

విశ్వశాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పోతురాజుల విన్యాసాలు,కళాకారుల ఆటపాటలు

దప్పు చప్పులతో,యువత కేరింతలతో మారుమోగిన కొత్తూరు పట్టణం



**కొత్తూర్ ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీలో విశ్వశాంతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మేకల నరసింహ యాదవ్,ఉపాధ్యక్షులు ఎస్.సుధాకర్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.పోచమ్మ గుడి నుండి మైసమ్మ గుడి వరకు సాగిన ఈ ఊరేగింపు బాణాసంచా,బ్యాండ్ వాయిద్యాలు,దప్పు చప్పుళ్ళు, కళాకారుల నృత్య ప్రదర్శనతో కనువిందు చేసింది.కొత్తూరు పట్టణంలో పలారం బండి ఊరేగింపు నిర్వహించడంతో యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే మహిళలు,చిన్నారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి యూత్ క్లబ్ సభ్యులు మేకల రవీందర్ యాదవ్,నాగరాజ్ శర్మ,బండి శ్రావణ్ యాదవ్,మేకల రాజు యాదవ్,మేకల గణేష్ యాదవ్,టెంట్ కుమార్ యాదవ్,మొగ్ర కార్తీక్ రెడ్డి,మాసుల సురేందర్,లక్ష్మారెడ్డి,జండ గూడెం యాదయ్య గౌడ్, ఎంబడి భాస్కర్,మేకల కుమార్ యాదవ్,శేఖర్ యాదవ్,మెకానిక్ గిరి,మాసుల రాజు ముదిరాజ్, ఎరుకలి శ్రవణ్,వెంకటేష్ ముదిరాజ్, వేణు గోపాల్ చారి,నరసింహ గౌడ్,బాలకృష్ణ,గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# మేనమామ" బంధం కాదు... సనాతన కుటుంబ వ్యవస్థకు భరోసా

**ఆడబిడ్డకు పుట్టింటి ప్రేమ, కుటుంబ బాధ్యత, శాశ్వత అనుబంధానికి ప్రతీకగా నిలిచిన భారతీయ సనాతన కుటుంబ వ్యవస్థను భావితరాలకు అందిద్దాం**

**నాగారం, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** భారతీయ సనాతన ధర్మంలో కుటుంబం అనేది కేవలం రక్త సంబంధాల సమాహారం కాదు. అది ప్రేమ, బాధ్యత, పరస్పర విశ్వాసం, ఆత్మీయత, సంస్కారం, విలువలతో నిర్మితమైన ఒక గొప్ప సామాజిక వ్యవస్థ. ఈ వ్యవస్థలో ప్రతి బంధానికి ఒక ప్రత్యేక స్థానం, ఒక సామాజిక బాధ్యత, ఒక ధార్మిక పరమార్థం ఉంది. అలాంటి అత్యంత గౌరవనీయమైన బంధాలలో "మేనమామ" స్థానం విశిష్టమైనది. మన పెద్దలు మేనమామను ఒక వ్యక్తిగా మాత్రమే చూడలేదు. ఆడబిడ్డ జీవితానికి పుట్టింటి నుంచి ఎల్లప్పుడూ అండగా నిలిచే బాధ్యతాయుతమైన వ్యవస్థగా భావించారు. కుటుంబ వ్యవస్థలో ఎలాంటి కష్టకాలం వచ్చినా, పుట్టింటి ప్రేమ ఎప్పటికీ తగ్గిపోకూడదనే గొప్ప దూరదృష్టితో ఈ సంప్రదాయాన్ని నిర్మించారు.తల్లి తర్వాత తల్లి ఇంటి భరోసా వివాహానంతరం కుమార్తె కొత్త ఇంటికి వెళ్లినా, ఆమెకు పుట్టింటి అనుబంధం ఎప్పటికీ తెగిపోకూడదనే సందేశాన్ని మన సంస్కృతి ప్రతి ఆచారంలో నాటింది. ఆ అనుబంధానికి ప్రతీకగా అనేక ప్రాంతీయ సంప్రదాయాల్లో మేనమామకు ప్రత్యేక గౌరవం లభించింది. గతంలో సామాజిక భద్రతా వ్యవస్థలు లేని రోజుల్లో కుటుంబ సభ్యులే ఒకరికొకరు భరోసాగా నిలిచేవారు. అలాంటి సందర్భాల్లో తల్లి కుటుంబం నుంచి మేనమామ పిల్లలకు మానసిక, సామాజిక, కుటుంబ పరమైన అండగా నిలవాలని పెద్దలు భావించారు. అందుకే "తల్లి తర్వాత తల్లి ఇంటి ప్రేమ" అనే భావన తరతరాలుగా కొనసాగింది. జీవితంలోని ప్రతి శుభారంభానికి పుట్టింటి సాక్ష్యం భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో నామకరణం, అక్షరాభ్యాసం, వివాహం వంటి శుభకార్యాల్లో మేనమామకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ప్రాంతాలను బట్టి ఆచారాలు మారినా, వాటి వెనుక ఉన్న ఉద్దేశ్యం మాత్రం ఒకటే---పుట్టింటి ఆశీస్సులు లేకుండా శుభకార్యాలు అసంపూర్ణం కాకూడదు. ఇది ఒక కుటుంబం మరో కుటుంబాన్ని గౌరవించే సంస్కృతికి నిదర్శనం. శుభకార్యాల ద్వారా రెండు కుటుంబాల మధ్య అనుబంధం మరింత బలపడాలనే సనాతన ధర్మ సందేశం ఇందులో దాగి ఉంది. సారె, పసుపు--కుంకుమ వెనుక ఉన్న మానవీయ విలువలు పుట్టింటి నుంచి వచ్చే సారె, పసుపు, కుంకుమ కేవలం వస్తువులు కావు. అవి ఒక కుమార్తెకు పుట్టింటి ప్రేమను గుర్తు చేసే ఆత్మీయతకు చిహ్నాలు. "నీవు ఎక్కడ ఉన్నా ఈ ఇల్లు నీదే" అనే నమ్మకాన్ని అందించే కుటుంబ సందేశం. ఈ సంప్రదాయాలు ఆడబిడ్డకు గౌరవం, ఆత్మవిశ్వాసం, భావోద్వేగ భద్రతను కల్పించే సామాజిక వ్యవస్థగా మన పెద్దలు రూపొందించారు. జీవితాంతం కొనసాగే పుట్టింటి అనుబంధరాన్ని ప్రాంతీయ సంప్రదాయాల్లో వివాహిత మహిళ మరణించినప్పుడు పుట్టింటి నుంచి వస్త్రం సమర్పించే ఆచారం కనిపిస్తుంది. ఇటువంటి ఆచారాలు ప్రాంతాలను బట్టి మారవచ్చు. అయితే వాటి వెనుక ఉన్న భావం మాత్రం ఒకటే---కుమార్తె జీవితాంతం పుట్టింటి ప్రేమకు అర్హురాలే అనే సందేశం. ఇది బంధుత్వానికి ఇచ్చిన అత్యున్నత గౌరవానికి ప్రతీకగా భావించబడుతుంది.

నేటి సమాజానికి అవసరమైన సందేశం సాంకేతిక అభివృద్ధి, నగరీకరణ, ఉమ్మడి కుటుంబాల తగ్గుదల కారణంగా కుటుంబ బంధాలు క్రమంగా దూరమవుతున్నాయి. పిల్లలకు బంధుత్వాల విలువ తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ఇలాంటి సమయంలో సనాతన కుటుంబ వ్యవస్థలోని మానవీయ విలువలను మళ్లీ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మేనమామ మాత్రమే కాదు, తాత, అమ్మమ్మ, నానమ్మ, పిన్ని, బాబాయి, అత్త, మామ---ప్రతి బంధం కుటుంబానికి ఒక బలమైన స్తంభం. సంప్రదాయాలను కాపాడుకుందాం... విలువలను భావితరాలకు అందిద్దాం సనాతన ధర్మం మనకు నేర్పింది కేవలం ఆచారాలను కాదు; బాధ్యతను, ప్రేమను, పరస్పర గౌరవాన్ని, కుటుంబ ఐక్యతను. కాలానికి అనుగుణంగా ఆచారాలు మారినా, వాటి వెనుక ఉన్న విలువలు



శాశ్వతమైనవి. మన పిల్లలకు ఆస్తి మాత్రమే కాదు, బంధాల విలువను కూడా వారసత్వంగా అందిద్దాం. కుటుంబాలను కలిపి ఉంచే ఈ సాంస్కృతిక సంపదను పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత. ముగింపు మేనమామ అనేది ఒక బంధుత్వ పదం కాదు... అది బాధ్యతకు ప్రతిరూపం.

అది పుట్టింటి ప్రేమకు చిరునామా. అది ఆడబిడ్డకు ఆత్మవిశ్వాసం.

**అది కుటుంబ ఐక్యతకు శాశ్వత చిహ్నం.**

సనాతన భారతీయ కుటుంబ వ్యవస్థలో నిక్షిప్తమైన ఈ విలువలను భావితరాలకు అందించడం ద్వారా కుటుంబ బంధాలు బలపడతాయి, సమాజం మరింత సుస్థిరంగా నిలుస్తుంది.

సి. హెచ్. కాశీ విశ్వనాథ్
మేనేజింగ్ డైరెక్టర్
వేణు ఫీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
వైస్ ప్రెసిడెంట్
ఐపీజీఏ -- తెలంగాణ రాష్ట్ర శాఖ

# ప్రభుత్వ బడుల్లో అమెజాన్ పోషకాహార కార్యక్రమం



**హైదరాబాద్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** విద్యార్థుల్లో ఆకలి కారణంగా గైర్హాజరును తగ్గించి, ఏకాగ్రత పెంచడం లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలోని కందుకూర్, యాచారం, షాబాద్ మండలాల్లో 130 ప్రభుత్వ పాఠశాలల్లో 9,071 మందికి పైగా విద్యార్థులకు అమెజాన్, శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అదనపు పోషకాహార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయా సంస్థల ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షాబాద్ మండలం హైతాబాద్ జె.పి.హెచ్.ఎస్.లో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వారానికి ఆరు రోజులు రాగి జావ, మల్టీగ్రెయిన్ కుకీలు, సజ్జలు-వేరుశనగ-నువ్వుల చిక్కీలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 50 లక్షలకు పైగా భోజనాలు అందించగా, నెలకు 2.5 లక్షలకు పైగా భోజనాలు అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎ.మధుసూధన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**హైదరాబాద్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** ఎముకలు, కీళ్ల ఆరోగ్యంపై ఉచిత వైద్య శిబిరం శనివారం నారాయణగూడలోని మారుతి ఏజెన్సీ ప్రాంగణంలో లీ ఫౌండేషన్, మారుతి ఏజెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. 130 మందికి పైగా పాల్గొనగా, బోన్ మినరల్ డెన్సిటీ, బాడీ కాంపోజిషన్, హిమోగ్లోబిన్, షుగర్, బీపీ తదితర పరీక్షలు నిర్వహించి, వైద్య సలహాలు, మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలా రాణి మాట్లాడుతూ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఫౌండేషన్ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో లీ హెల్త్ మేనేజర్ సురేష్, క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని, క్లినికల్ న్యూట్రిషనిస్టులు మాధురి, శివ ప్రియ, శాంతి, లీ ప్రతినిధులు గౌరవ్, అజిత్, లీ టీమ్ సభ్యులు, మారుతి ఏజెన్సీ అధినేత రత్నేష్ కుమార్ అగర్వాల్, మధు అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించిందని లీలా రాణి తెలిపారు.

# కూకట్‌పల్లి అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేయాలి

**ఎన్నికల సమయంలో రాజకీయంగా పోరాడుదాం**

**టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్**

**కూకట్‌పల్లి, అగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా పోరాడదామని, ప్రస్తుతం కూకట్‌పల్లి అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తాను కోరినట్లు తెలిపారు. కూకట్‌పల్లి వసంత్‌నగర్ డివిజన్‌లోని ఎస్ ఎం ఆర్, విశ్వంభర కాలనీల్లో నియోజకవర్గ నాయకులు మాకినేని యాక నారాయణ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాదయాత్రకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పాదయాత్రలో కాలనీ వాసులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలను పేరుపేరునా పలకరించి, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



కూకట్‌పల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ జేఎన్టీయూ సమీపంలో స్కైవాక్, గోపాల్‌నగర్--మంజీరా రోడ్ అభివృద్ధి పనుల గురించి ప్రస్తావించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మైసమ్మ చెరువు, కాముని చెరువు, సున్నం చెరువు, ఐడియల్ చెరువులను హైడ్రా సహకారంతో ఆక్రమణల నుంచి విముక్తి కల్పించి, వాటిని అభివృద్ధి చేసి సుందరీకరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారంపై సిఎంసీ కమిషనర్ సృజన ని కలిసి చర్చించానని, సమస్యలపై ఆమె సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు బండి రమేష్ తెలిపారు. కూకట్‌పల్లి అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేయాలి. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయంగా పోరాడుదాం.. కానీ ప్రజల సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి



విషయంలో కలిసి ముందుకు సాగుదాం" అని బండి రమేష్ స్పష్టం చేశారు. వసంత్‌నగర్ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించిన యాక నారాయణ వినోద్ నిర్వాహకులను బండి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ బాబు, సాయిబాబు చౌదరి, రంగమోహన్, చవ్వ శ్రీనివాస్, మాధవరెడ్డి, శివరామకృష్ణ, నవీన్, గోపాల్ చౌదరి, రమణ, వాసు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు జిల్లా గణేష్ ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత ఆహ్వాన పత్రిక అందజేసి బోనాల పండుగ సందర్భంగ అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాల్సిందినగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయలకు ప్రతీక బోనాల పండుగ, ఆషాడ మాస చివరి ఆదివారం హైదరాబాద్ చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహిస్తారని ఈ పూజ కార్యక్రమంలో నన్ను ఆహ్వానించడం ఆనందంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో పలు కాలనీల ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# గాజులరామరంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్‌లో ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు.**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 8(ప్రజా జ్యోతి )** అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న జయంతి వేడుకలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. గాజులరామారం చౌరస్తాలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న ధైర్యం, ప్రజాసేవా స్ఫూర్తి, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజల కోసం పోరాడిన మహనీయుడి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, వచ్చే జయంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామని నాయకులు తెలిపారు. పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దుర్గయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు వాసుదేవ్ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు యాదగిరి ముదిరాజ్, కోశాధికారి శ్రీధర్ ముదిరాజ్, బీజేపీ నాయకులు సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, రాష్ట్ర యువజన ముదిరాజ్ సంఘం నాయకులు, జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, జర్నలిస్ట్ సంఘ నాయకులు బక్కని. పాండురంగం ముదిరాజ్, దేవేందర్‌నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, మహావీర్ ముదిరాజ్, శివ ముదిరాజ్, శివకుమార్, గోపాల్ ముదిరాజ్, సాకేత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ సుమిత్రానగర్‌లో విషాదం... భర్తపై అనుమానాలు.. మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

**7 నెలల చిన్నారిని అత్త వద్దకు అప్పగించి ఉరివేసుకున్న మహిళ**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన బాలానగర్ పోలీసులు**

**బాలానగర్, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. భర్తపై అనుమానాలు, కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా, మెదక్ మండలం మక్తా భూపతిపూర్‌కు చెందిన దొమ్మాట నవనీత (28)కు మల్లేశంతో వివాహమైంది. ఆమె భర్తతో కలిసి బాలానగర్ పరిధిలోని సుమిత్రానగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తోంది. వీరికి ఏడు నెలల కుమారుడు కృష్విన్ ఉన్నాడు. భర్త ఓ ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో నవనీత తన ఏడు నెలల కుమారుడిని అత్త వద్ద ఆడుకునేందుకు అప్పగించి మరో గదిలోకి వెళ్లింది. కొంతసేపటి తర్వాత ఆమె ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. భర్తపై అనుమానాలే కారణమా? ప్రాథమిక విచారణలో భాగంగా పోలీసులు కుటుంబ సభ్యులను విచారించగా.. నవనీత భర్త మద్యపానానికి అలవాటు పడినట్లు, అంతేకాకుండా మరో మహిళతో తన భర్తకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ఆమె కొంతకాలంగా మనస్తాపానికి గురవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో శనివారం ఆమె భర్త తన స్నేహితులతో కలిసి చీరాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. వెళ్లవద్దని నవనీత అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఆయన స్నేహితులతో కలిసి చీరాలకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంతో తీవ్ర మనస్తాపానికి గురైన నవనీత ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



ప్రారంభించారు. ఆత్మహత్యకు దారితీసిన పూర్తి కారణాలు, కుటుంబ పరిస్థితులు, ఇతర అంశాలపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి తదుపరి చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఏడు నెలల పసిబిడ్డను తల్లి ఒడికి దూరం చేసిన ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

# బోనాల పండుగలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా భద్రత ఏర్పాట్లు చేయాలి

**నిర్వాహకులతో బాలానగర్ ఏసీపీ సమావేశం**

**నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించిన బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి**



**బాలానగర్, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :** బోనాల పండుగను పురస్కరించుకుని ఉత్సవాలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు బాలానగర్ ఏసీపీ ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలు చేపట్టడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల నిర్వహణలో పోలీసు శాఖ సూచించే నిబంధనలు, మార్గదర్శకాలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని ఏసీపీ సూచించారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

**ప్రజల భద్రతకు ప్రాధాన్యత**

బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల రద్దీ, ఊరేగింపులు, ప్రత్యేక కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఏసీపీ సూచించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఉత్సవాల సమయంలో వాహనాల రాకపోకలు, భక్తుల రద్దీ, ఊరేగింపు మార్గాలు, పార్కింగ్ తదితర అంశాలపై నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

**పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి**

బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఏసీపీ కోరారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసుల సూచనలను పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందంగా జరుపుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని బాలానగర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పచ్చదనం కోసం ఎంపీకి ఉప్పల్ ఎమ్మెల్యే వినతిపత్రం

**మొక్కల సంరక్షణకు 30,000 ట్రీ గార్డులు అందించాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి**




**ఉప్పల్,ఆగస్టు8,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న విస్తృత హరిత కార్యక్రమాల్లో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించేందుకు 30,000 ట్రీ గార్డులు అవసరమని ఇందుకు రూ.60 లక్షల సీస్సార్ సహాయం అందించాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఈ సీ ఐ ఎల్ సంస్థకు సీస్సార్ ద్వారా ట్రీ గార్డులు లేదా ఆర్థిక సహాయం అందించాలని ప్రతిపాదన సమర్పించగా, దానికి మద్దతుగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎంపీకి ఈ వినతిపత్రం అందించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు అవసరమైన రక్షణ కల్పిస్తే నియోజకవర్గంలో పచ్చదనం మరింత పెరుగుతుందని, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పచ్చదనం పెంపు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి కొనసాగుతోంది.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు నాయకులు నాగారం బాబు
బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం

**పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్... ప్రశాంతి నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయి. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అశోక్,అశోక్, మురుగేష్, శ్రీనివాస్, సత్తి కుమార్,గోపాల్,ప్రణేష్,బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజకుమార్, సుధాకర్ రెడ్డి, కృష్ణ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు. సభ్యులు,స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల పాలిట" రాబిన్ హుడ్" పండుగ సాయన్న

**కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :** దొరల, పెత్తందార్ల ఆధిపత్యానికి గండికొట్టి, పేదల పక్షాన నిలబడిన తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి కార్యక్రమం శనివారం మూసాపేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై పండుగ సాయన్నకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు తూము వేణు, రజనీకాంత్, చిన్నారావ్, శేఖర్, రమణ, నర్సింగరావు, వాసు, అమీర్ తదితరులు పండుగ సాయన్నకు నివాళులు అర్పించారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన ఎస్ ఆర్ నాయక్ నగర్ నూతన కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 8(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ ఆర్ నాయక్ నగర్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన బాబీ మరియు కార్యవర్గ సభ్యులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీనిపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ స్పందిస్తూ, కాలనీల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేయించి, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ నాయక్ నగర్ మాజీ అధ్యక్షులు గోగినేని శ్రీనివాసరావు , టి బాబి(సాయి చరణ్) అధ్యక్షులు, కిషోర్ రవిచంద్రన్ జనరల్ సెక్రెటరీ, వై ప్రదీప్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్, నాగ శిరోమణి ఆర్గనైజింగ్ సెక్రెటరీ, వర్మ ట్రెజరర్, జి ఎస్ కిషోర్ వైస్ ప్రెసిడెంట్, రాఘవేంద్రరావు జాయింట్ సెక్రెటరీ, ఆర్ సురేష్ నాయక్ జాయింట్ సెక్రెటరీ, చంద్రకాంత్ జాయింట్ సెక్రెటరీ, భాగ్య రావు జాయింట్ సెక్రెటరీ, యూనస్, మాల్యాద్రి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కుల కోసం ఐక్యంగా పోరాటం

## 11వ తేదీన కొత్తూరు ఎమ్మార్వో కార్యాలయం ధర్నా కార్యక్రమం సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు





**కొత్తూర్ ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో “పర్యావరణ ఉద్యానవనం” పేరుతో డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు ఆర్టీ నంబర్ 641 ను వెంటనే రద్దు చేయాలని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ ఉత్తర్వును రద్దు చేయాలనే డిమాండ్‌తో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశాయి. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 11 మంగళవారం కొత్తూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద మొదటి దశగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. కొత్తూరు పత్రికా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సిద్ధాపూర్‌లో పారిశ్రామిక ఉద్యానవనం కోసం భూసేకరణ చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భూములను చెత్త డంపింగ్ యార్డు కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయించడం దారుణమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గతంలో డంపింగ్ యార్డు రానివ్వమని చెప్పి ఉద్యమాన్ని ఆపి పాలాభిషేకాలు చేయించుకున్న కొద్ది రోజుల్లోనే జి ఓ ఉత్తర్వు రావడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ఈ జి ఓ 641 ఉత్తర్వు రద్దు కోసం ఆగస్టు 11 ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కమిటీ సమన్వయకర్త తిరుమలయ్య మాట్లాడుతూ సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కుకు భంగం కలిగించడమేనని అన్నారు. ఇది కేవలం సిద్ధాపూర్ సమస్య మాత్రమే కాదని, ఉస్మాన్ సాగర్ నీటిని తాగే సుమారు 20 లక్షల మంది ప్రజల ఆరోగ్య సమస్య అని హెచ్చరించారు. వర్షాకాలంలో చెరువుల ద్వారా కలుషిత నీరు ఉస్మాన్ సాగర్‌లోకి చేరే ప్రమాదం ఉందని తెలిపారు. ఉత్తర్వు రద్దు అయ్యే వరకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కమిటీ కో - చైర్మెన్ ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మోసపూరిత మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంతోనే చర్చలు జరపాల్సిన అవసరం ఉండగా కలెక్టర్లతో చర్చలు జరపడం ప్రయోజనం లేదని అన్నారు. కమిటీ కన్వీనర్ పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ప్రజల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం క్షమించరాని విషయమని అన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పెరుగుతుండగా, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ప్రభుత్వ ఉత్తర్వు ఆర్టీ నంబర్ 641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 11 ధర్నాలో అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ,కమిటీ సమన్వయకర్త టీజీ శ్రీనివాస్, సహాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,వడ్డే బాలయ్య,సహకన్వీనర్లు ఈశ్వర్ నాయక్,రవీంద్రనాథ్, అర్జునప్ప, రాజు,దేవేందర్ యాదవ్,మెండే కృష్ణయ్య యాదవ్,కోస్గి శ్రీనివాస్,యాదయ్య,నక్కల వెంకటేష్ గౌడ్,బాబు రాజ్ నాయక్, నార్యానాయక్, నరేష్ నాయక్, కడరీ శ్రీశైలం యాదవ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా సొసైటీలు పనిచేయాలి

## పనిచేసే నాయకులకే రాజకీయ భవిష్యత్తు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్,ఆగస్ట్ 08(ప్రజాజ్యోతి):**రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సింగిల్ విండో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆరుగురు చైర్మన్లు, ఆరుగురు వైస్ చైర్మన్లు, 74 మంది డైరెక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన, నిబద్ధత కలిగిన నాయకులకు అవకాశం కల్పించామని తెలిపారు. పనిచేసే ప్రతి నాయకుడికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందన్నారు. పీఏసీఎస్ సొసైటీల ద్వారా రైతులకు రుణాలు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు అందుతున్నాయని పేర్కొన్నారు. రైతులు విత్తనాలు నాటే దశ నుంచి పంటను మార్కెట్‌కు తరలించే వరకు సొసైటీలు అండగా నిలవాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సొసైటీ సభ్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. కొందుర్గు, షాద్‌నగర్, చేగూరు, మేకగూడ సొసైటీల పనితీరును అభినందించిన ఎమ్మెల్యే.. నందిగామ సొసైటీ పనితీరును మెరుగుపర్చుకోవాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రాజెక్ట్ ఉద్వాసన”కు విశేష స్పందన ఒక్కరోజులో 983.85 కిలోల దివ్య వ్యర్థాల సేకరణ






**ఉప్పల్,ఆగస్ట్8,(ప్రజాజ్యోతి):**పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయాలకు గౌరవం కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన“ప్రాజెక్ట్ ఉద్వాసన”కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి),లూప్ సస్టైనబిలిటీ సంస్థ సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా దేవాలయాల్లో వినియోగానికి అనర్హంగా మారిన పాత దేవతా చిత్రాలు, విరిగిన ఫోటో ఫ్రేములు, విగ్రహాలను శాస్త్రోక్తంగా సేకరించి, వాటిని సాధారణ చెత్త ప్రవాహంలోకి వెళ్లకుండా ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు.ఎంఎంసి కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ మాట్లాడుతూ, **08.08.2026**న **3** జోన్ల పరిధిలో ఎంపిక చేసిన **8** దేవాలయాల్లో మొత్తం **983.85** కిలోల దివ్య వ్యర్థాలను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు, భక్తుల విశ్వాసాలు సాంప్రదాయాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన వ్యర్థ నిర్వహణకు మార్గం సుగమం అవుతోందని పేర్కొన్నారు.

శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉద్వాసన పూజా కార్యక్రమంలో అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ రవీందర్ సాగర్ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు స్థానిక పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ ఇళ్లలో ఉన్న పాత, విరిగిన దేవతా చిత్రాలు, ఫోటో ఫ్రేములు, భిన్నమైన విగ్రహాలను ప్రాజెక్ట్ ఉద్వాసనకు అందజేశారు. **2.2** టన్నులకు పైగా దివ్య వ్యర్థాల సేకరణ,అదనపు కమిషనర్ రఘు ప్రసాద్ మాట్లాడుతూ, ప్రాజెక్ట్ ఉద్వాసన ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు **2.2** టన్నులకు పైగా దివ్య వ్యర్థాలను సేకరించినట్లు తెలిపారు. ప్రజల నుంచి లభిస్తున్న స్పందన ఈ కార్యక్రమం పట్ల ఉన్న విశ్వాసాన్ని, సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.మిగతా **7** దేవాలయాల్లోనూ ఉద్వాసన పూజలు ఎంపిక చేసిన **8** దేవాలయాల్లోని మిగతా **7** దేవాలయాలలో సంబంధిత డిప్యూటీ కమిషనర్లు పాల్గొని ఉద్వాసన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని దివ్య వ్యర్థాలను అందజేశారు. “భక్తి -- సంప్రదాయం -- పర్యావరణ పరిరక్షణ” అనే మూడు అంశాలను సమన్వయం చేస్తూ కొనసాగుతున్న ప్రాజెక్ట్ ఉద్వాసన ద్వారా, దేవతా చిత్రాలు విగ్రహాలను గౌరవప్రదం గా నిర్వహించడంతో పాటు, వాటిని సాధారణ చెత్తలో కలవకుండా నిరోధించే చర్యలకు ఎఫ్ ఎఫ్ సి ప్రాధాన్యత ఇస్తోంది.

మున్ముందు కూడా మరిన్ని దేవాలయాలు, ప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించి, ప్రజల భాగస్వామ్యంతో పర్యావరణహితమైన, సంప్రదాయాలను గౌరవించే దివ్య వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆహ్వానాలు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 8(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు పలు ప్రాంతాలలో జరగబోయే శుభ కార్యక్రమాలు, బోనాల పండుగ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.

# డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి.. ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 8(ప్రజా జ్యోతి )** రాష్ట్రంలో దేశంలో డ్రైవర్ల కొరత కొట్టుమిట్టాడుతుంది డ్రైవర్ వృత్తి లోనికి రావడానికి జంకుతున్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడం ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎలా బతకాలో తెలియకపోవడం డ్రైవర్ అంటేనే పిల్లలు ఇవ్వకపోవడంతో చాలామంది డ్రైవర్లు, బ్రమ్మచారు లుగా ఇబ్బంది జరుగుతుంది కావున వారి కోసం ప్రభుత్వం ఇన్సూరెన్స్, పిఎఫ్,ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలి ట్రాన్స్పోర్ట్ వాహనాల రవాణా పన్ను చెల్లింపుల్లో రుసుములో ఒక రెండు నుంచి ఐదు శాతం డబ్బులు విధిగా నిధులు సేకరించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారికి భద్రత కల్పించాలని అసెంబ్లీలో చర్చించాలని తెలియపరచడం జరిగింది. మరియు మహిళలకు కూడా 100 రూపాయలకే లైసెన్స్ ఇచ్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని దాని వల్ల మహిళలకు కూడా నిరుద్యోగ సమస్య నెరవేరుతుందని కూడా తెలియజేయడం జరిగింది, మరియు వందలాది గ్రామాలు జిహెచ్ఎంసి లో కలపడం

# రిటైర్డ్ ఐఏఎస్ విష్ణును కలసిన అజయ్ కుమార్ యాదవ్

-రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుధీర్ఘ చర్చలు



**హైదరాబాద్, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :** రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విష్ణును బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ హైదరాబాద్ లోని తన నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం దేశ వ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయ, పలు విషయాలపై రిటైర్డ్ ఐఏఎస్ విష్ణుతో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో బీసీ జన చైతన్య వేదిక స్టేట్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోసం పోచమ్మ ఆలయం చుట్టూ సీసీ రోడ్డు

సొంత నిధులతో పనులు చేపట్టిన కౌన్సిలర్ దంపతులు

బోనాల సందర్భంగా ఆలయ పరిసరాల శుభ్రత



**చేవెళ్ల, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):.**బోనాల వేడుకలను పురస్కరించుకుని చేవెళ్ల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ 12వ వార్డులోని పోచమ్మ ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మించారు. మున్సిపల్ కౌన్సిలర్ అతెల్లి మనీషా, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్‌రెడ్డి దంపతులు సొంత నిధులతో ఈ పనులు చేపట్టారు. అదేవిధంగా ఆలయ పరిసరాలను శుభ్రం చేయించి బోనాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఈ కార్యక్రమంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణంతో భక్తుల రాకపోకలకు మరింత సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సొంత నిధులతో ముందుకొచ్చిన కౌన్సిలర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, మాజీ డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అత్తెలి మధుసూదన్‌రెడ్డి, బీజేవైఎం నాయకులు పురుషోత్తంరెడ్డి, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, అత్తెలి ప్రశాంత్‌రెడ్డి, కాలనీవాసులు పలుగుట్ట భూమిరెడ్డి, మంగలి ప్రభు, తాళ్ల సాయికిరణ్ గౌడ్, మల్లిపెద్ది రమేష్ గుప్తా, రెడ్డిశెట్టి సాయికృష్ణ, దొరేపల్లి శ్రీకాంత్ గౌడ్, ఆశన్న గౌడ్, కిట్టు పంతులు, వివేక్ గౌడ్, సాయిరాం రెడ్డి, శక్తి, మహేశ్వరం నీరజ్, మల్కారం సన్నీత్, పుట్ట రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోతరాజు.. తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపం..



భక్తిని చాటాలి.. భయాన్ని కాదు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో పోతరాజుకు ప్రత్యేక స్థానం ఉంది. అమ్మవారి వెంట నడుస్తూ, వీరత్వాన్ని ప్రతిబింబించే పోతరాజు రూపం తరతరాలుగా ప్రజల భక్తిభావంతో ముడిపడి ఉంది. ఒకప్పుడు పోతరాజు వేషధారణ, నృత్యం, విన్యాసాలను చూస్తే పెద్దల్లో భక్తి భావం ఉప్పొంగేది. చిన్నారులు సైతం ఆసక్తిగా వేడుకలను తిలకించేవారు. కానీ కాలం మారుతున్న కొద్దీ కొన్ని చోట్ల పోతరాజు ప్రదర్శనల తీరు కూడా మారుతోంది. భక్తి, వీరత్వం ప్రతిబింబించాల్సిన చోట భయపెట్టే వేషధారణలు, మితిమీరిన విన్యాసాలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. అమ్మవారి జాతరను కుటుంబ సమేతంగా వీక్షించేందుకు వచ్చే చిన్నారులు కొన్ని ప్రదర్శనలను చూసి భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. పండుగను చూడటానికి వచ్చిన కుటుంబాలకు ఇలాంటి దృశ్యాలు అసౌకర్యంగా మారుతున్నాయి. భక్తికి బదులు భయం ఎందుకు? పోతరాజు సంప్రదాయం వెనుక ఉన్న ఉద్దేశం భయాన్ని కలిగించడం కాదు. అమ్మవారి శక్తికి ప్రతీకగా, వీరత్వానికి ప్రతిరూపంగా పోతరాజును కొలుస్తారు. అలాంటి



పవిత్ర సంప్రదాయాన్ని కేవలం వినోదం కోసం మితిమీరిన ప్రదర్శనలుగా మార్చడం ఎంతవరకు సమంజసం? మరోవైపు కొన్ని వేడుకల్లో మద్యం వంటి వ్యసనాల ప్రభావం కనిపించడం కూడా ఆందోళన కలిగించే అంశమే. భక్తి కార్యక్రమాల్లో సంయమనం, నియమ నిష్ఠలు పాటించాల్సిన అవసరం ఉంది. పండుగ పేరుతో సంప్రదాయానికి విరుద్ధమైన చర్యలకు తావిస్తే దాని అసలు స్ఫూర్తి దెబ్బతింటుంది. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం పొందాలనే ఆరాటం కూడా కొన్ని సందర్భాల్లో సంప్రదాయ ప్రదర్శనల స్వరూపాన్ని మార్చేస్తోంది. ఎక్కువ మంది దృష్టిని ఆకర్షించాలనే ఉద్దేశంతో మితిమీరిన విన్యాసాలు చేయడం, భయపెట్టే రూపాలను ప్రదర్శించడం సంప్రదాయ పరిరక్షణకు ఏమాత్రం ఉపయోగపడదు.

**సంప్రదాయానికి గౌరవం ఎక్కడ?**

బోనాల పండుగకు వచ్చే ప్రతి ఒక్కరూ వినోదం కోసం మాత్రమే రారు. అమ్మవారిని దర్శించుకోవడానికి, మొక్కులు చెల్లించుకోవడానికి కుటుంబాలతో కలిసి వస్తారు. అందులో చిన్నారులూ ఉంటారు. వారికి మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, భక్తి భావం కలిగించేలా వేడుకలు ఉండాలి. పండుగలో కనిపించే ప్రతి దృశ్యం భావితరాలపై ప్రభావం చూపుతుంది. అందుకే పోతరాజు ప్రదర్శనల్లో భక్తి, వీరత్వం, సంప్రదాయ విలువలు ప్రతిబింబించాలి. భయపెట్టే వేషధారణలు, మితిమీరిన విన్యాసాలు, అసభ్యకరమైన ప్రదర్శనలకు చోటు ఉండకూడదుమారుతున్న కాలానికి అనుగుణంగా వేడుకల్లో కొత్తదనం రావచ్చు. కానీ ఆ కొత్తదనం సంప్రదాయానికి భంగం కలిగించేలా ఉండకూడదు. పోతరాజు రూపం కనిపించినప్పుడు అమ్మవారి జాతర, తెలంగాణ సంస్కృతి, మన సంప్రదాయ వైభవం గుర్తుకు రావాలి. భయానక దృశ్యాలు కాదు.

**మార్పు రావాల్సిన సమయం**

ఇప్పటికైనా నిర్వాహకులు, పోతరాజు కళాకారులు, భక్తులు ఈ విషయంపై ఆలోచించాలి. పిల్లలు భయపడకుండా, కుటుంబాలు ఇబ్బంది పడకుండా, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనేలా బోనాల వేడుకలు సాగాలి. సంప్రదాయం అంటే కాలంతో పాటు మారిపోవడం కాదు.. కాలం మారినా దాని అసలు స్ఫూర్తిని కాపాడటం. పోతరాజు సంప్రదాయంలో ఉన్న భక్తి, వీరత్వం భావితరాలకు అందాలి. సామాజిక మాధ్యమాల్లో కనిపించాలనే ఆరాటంలో మన సంస్కృతికి ఉన్న అసలైన రూపం కనుమరుగుకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. పోతరాజును చూసినప్పుడు భక్తి కలగాలి.. భయం కాదు. అదే బోనాల పండుగకు, తెలంగాణ సంప్రదాయానికి మనం ఇచ్చే నిజమైన గౌరవం.

వ్యాసకర్త : మద్దెల సురేందర్
విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి, రిపోర్టర్ -- చేవెళ్ల,
ఫోన్ నంబర్ : 9866826124

# జోయాలుక్కాస్ షోరూమ్ 2026 ఆగస్టు 8 నుండి బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో

**గ్రూప్ చైర్మన్ ఎండి డాక్టర్ జోయ్ అలుకాస్**

శేరిలింగంపల్లి, ఆగస్ట్ 08 (ప్రజాజ్యోతి):కొండాపూర్ తెలంగాణ జోయాలుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ ఆగస్టు 8, 2026 నుండి కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్ ఎదురుగా ఉన్న సిగ్నేచర్ టవర్స్‌లోని తమ షోరూంలో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో తెలంగాణ ప్రజలను మంత్రముగ్ధులను చేయనుంది.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన,వజ్రాభరణాలలో నైపుణ్యం,సొబగులు, సరికొత్త ఆవిష్కరణల అపురూప వేడుకను అందిస్తుంది.పెళ్లిళ్ళకు వాడే అద్భుతమైన నగల సెట్‌ల నుండి నిత్యం ధరించే ఆధునిక ఆభరణాల వరకు,ఈ షోలో కాలాతీతమైన సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఆభరణాలు లభ్యమవుతాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఈ షో జరిగే పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ ఎండి



అయిన డాక్టర్ జోయ్ అలుక్కాస్ ఇలా అన్నారు.బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల శాశ్వతమైన ఆకర్షణకు,ఆభరణాల రూపకల్పనలో మా పరిపూర్ణతకు నివాళి. తెలంగాణ మా ప్రయాణంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది,పండుగల సమయంలో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం,ప్రత్యేకత మరియు అత్యుత్తమ కళాత్మకతను ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన సమయంలో 1 లక్ష రూపాయలు,అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారుడికి ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది. ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంది.బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ఆగస్టు 23, 2026 వరకు తెలంగాణలోని కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్ ఎదురుగా ఉన్న సిగ్నేచర్ టవర్స్ షోరూంలో మాత్రమే జరుగుతుంది. సందర్శకులను వజ్రాల అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి ముక్క విలాసం,ప్రేమ,కాలాతీతమైన ఆకర్షణ కథను చెబుతుంది.

# ఆ బ్రిడ్జ్ కథ మూన్నాళ్ళ ముచ్చటేనా......!

**రూ. కోటి 26 లక్షల ప్రజాధనం.. రెండు నెలలకే పనుల ప్రశ్నార్థకం!**
**కొందుర్గు మండలంలో వెక్కిరిస్తున్న వంతెన నిర్మాణ నాణ్యత**
**నెర్రెలు చాచిన సిమెంట్ రోడ్డు.. కుంగిపోయిన అప్రోచ్ మార్గంలి**
**రక్షణ గోడల కరువు.. ప్రజల ప్రాణాలు గుప్పిట్లో**
**నాసిరకం పనులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్**





**రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆర్భాటాల మధ్య ప్రారంభమైన ఓ వంతెన.. రెండు నెలలు తిరగకముందే పగుళ్లుబారి నెర్రెలు చాచింది. కోట్లాది రూపాయల ప్రజాధనం కాంట్రాక్టర్ల ధనదాహానికి, అధికారుల పర్యవేక్షణా లోపానికి నిలువెత్తు సాక్ష్యంగా మారింది. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో ఇటీవలే నిర్మించిన వంతెన దయనీయ పరిస్థితి ఇది. స్థానిక గంగన్నగూడెం గ్రామస్తులకు వర్షాకాలంలో రాకపోకల కష్టాలు తీర్చాల్సిన ఈ వంతెన.. ఇప్పుడు వారి పాలిట ప్రాణసంకటంగా మారుతోంది.

**నెలలు గడవక ముందే కుంగుబాటు**

గంగన్నగూడెం ప్రజల దశాబ్దాల కలను నెరవేరుస్తూ, జూన్ 15, 2026న రూ. 1.26 లక్షల "హెచ్ఎండీఏ" నిధులతో ఈ వంతెనను అట్టహాసంగా ప్రారంభించారు. కానీ, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా గాలికొదిలేశారు అనడానికి వంతెనపై ఏర్పడిన భారీ పగుళ్లే నిదర్శనం. ప్రారంభించిన నాటి నుంచి కనీసం వంద రోజులు కూడా పూర్తి కాకముందే.. అప్రోచ్ రోడ్డు కుంగిపోవడం, సిమెంట్ రోడ్డు నిలువునా రెండుగా చీలిపోవడంతో వంతెన మన్నికపై స్థానికుల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు కాంట్రాక్టర్ మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల కుమ్మక్కు వల్లే ఇంతటి నాసిరకం పనులు జరిగాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రమాదకరంగా ప్రయాణం.. రక్షణ గోడలు ఏవి?**

వంతెన నిర్మాణంలో భద్రతా ప్రమాణాలను సైతం విస్మరించారు. వంతెనకు అనుసంధానంగా ఎత్తుగా ఉన్న అప్రోచ్ రోడ్లకు ఇరువైపులా తప్పనిసరిగా ఉండాల్సిన రక్షణ గోడలు (రిటైనింగ్ వాల్స్) నిర్మించలేదు. కేవలం వంతెన ఉన్నంత మేరకు మాత్రమే గోడలు కట్టి వదిలేశారు. దీనివల్ల రాత్రి వేళల్లో, వర్షపు సమయాల్లో ద్విచక్ర వాహనదారులు, రైతులు, పాదచారులు అదుపుతప్పి కిందపడితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.

**కఠిన చర్యలు తీసుకోవాలి: పవన్ కళ్యాణ్, గ్రామస్థుడు**



వంతెన దుస్థితిపై గంగన్నగూడెం గ్రామస్థుడైన పవన్ కళ్యాణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో వర్షాలు పడితే వాగు దాటలేక తీవ్ర అవస్థలు పడేవాళ్లం. ఇప్పుడు బ్రిడ్జి వచ్చినా ప్రాణభయం పోలేదు. ఈ ఏడాది ఇంకా పెద్దగా వర్షాలు పడకముందే బ్రిడ్జి కుంగిపోతోంది, రోడ్లు చీలిపోతున్నాయి. గత సంవత్సరాల్లో లాగా భారీ వర్షాలు కురిసి, వాగు ఉధృతంగా ప్రవహిస్తే ఈ బ్రిడ్జి కొట్టుకుపోవడం ఖాయం. కోటి రూపాయలకు పైగా ఖర్చు పెట్టి ఇంత నాణ్యతా లోపంతో పనులు ఎలా చేస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. ఈ నాసిరకం నిర్మాణానికి బాధ్యులైన కాంట్రాక్టర్, అధికారులపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థుడైనటువంటి పవన్ కళ్యాణ్ కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి పనులపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. తక్షణమే వంతెనకు మరమ్మతులు చేపట్టి, అప్రోచ్ రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించి ఎలాంటి ప్రాణనష్టం జరగకముందే మేల్కోవాలని గంగన్నగూడెం స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎన్టీఆర్ నగర్ లో చైతన్య పాఠశాలలో బోనాల సందడి

**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటిన విద్యార్థులు**
**పోతురాజుల విన్యాసాలతో అలరించిన చిన్నారులు**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్‌లోని నియో చైతన్య పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల వైభవాన్ని విద్యార్థులకు పరిచయం చేస్తూ నిర్వహించిన ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, కరస్పాండెంట్ ఉమా, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు పసుపు, కుంకుమ, నైవేద్యాలతో బోనం సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు.తెలంగాణ పండుగల విశిష్టత,బోనాల పండుగ ప్రాశస్త్యాన్ని విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు.సంప్రదాయ వేషధారణలో పోతురాజులుగా విద్యార్థులు చేసిన విన్యాసాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది,విద్యార్థులు కలిసి విందులో పాల్గొని బోనాల వేడుకలను ముగించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**. నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యం**





**బోయినపల్లి, ఆగస్టు08 (ప్రజాజ్యోతి):** ఎవరూ లేని వారికి దేవుడే దిక్కంటారు. అయినవారికి దూరమై ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న పిల్లలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ అభ్యర్థన మేరకు ఇక ఐకెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సభ్యులు ఆర్. నారాయణ, ఆరోగొండ నర్సింహులు, బచ్చు లక్ష్మణ్, కె. లింగయ్య ముఖ్య అతిథులుగా హాజరై దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్. నారాయణ మాట్లాడుతూ.. మనిషి శరీరంలోని ప్రతి అవయవం ముఖ్యమైనదేనని, అయితే నోటి ఆరోగ్యం మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అన్నారు.దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఇన్‌ఫెక్షన్లు చిగుళ్లు, నాలుక, నోటి భాగాలకు వ్యాపించి ఇతర అనారోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందన్నారు.ముఖ్యంగా చిన్నారుల్లో దంత సమస్యలు అధికంగా కనిపిస్తున్నందున, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కార్పొరేట్ స్థాయిలో ఉచిత దంత వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే నోటి, దంతాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో సుమారు 180 మంది విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు, వైద్య సేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్లమ్మ, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ అర్బన్ జిల్లా నూతన అధ్యక్షుడికైనా గిరి వర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు ఇలిటం నరసింహారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు8,(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గిరివర్ధన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని మేమందరము ఆకాంక్షిస్తున్నాము ఈ కార్యక్రమంలో గడ్డం సాయి కిరణ్ వేముల వెంకట్ రెడ్డి బీరప్ప అశోక్ రెడ్డి ఇల్లిటం నరసింహారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బోనాల జాతరకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**అల్వాల్, ఆగస్టు 8 ప్రజా జ్యోతి** ఓల్డ్ అల్వాల్‌లోని నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు శనివారం మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. రేపు నిర్వహించనున్న బోనాల జాతర, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరై ఉత్సవాల్లో పాల్గొనాలని ఆయనకు ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అందించిన ఆహ్వానానికి రాజ్ జితేందర్ నాథ్ కృతజ్ఞతలు తెలిపారు. బోనాల జాతర, ఫలహారం బండి ఊరేగింపు వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా మరియు విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీ సభ్యులకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**అల్వాల్, ఆగస్టు 8 ప్రజా జ్యోతి** ఓల్డ్ అల్వాల్‌లోని వివిఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన అల్వాల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధితో పాటు సమాజ సంక్షేమానికి నూతన కార్యవర్గం మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సంఘం ద్వారా చేపట్టే సామాజిక, సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా అమర శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా గోలి వేణుగోపాల్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుమ్మడివెల్లి శ్రీనివాసులు గుప్తా, కోశాధికారిగా తోడుపునూరి రవి గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో అల్వాల్ మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శరణగిరి, సురేష్, అతిక్ పాషా, శిల్ప, వర్ష, హరిత, రేవంత్ రెడ్డి, తిరుమల్, పెంటారెడ్డి, సత్యనారాయణ, సతీష్ తదితరులతో పాటు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# క్రీడల్లో బాలికల ప్రతిభను ప్రోత్సహించాలి

యు-17 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో కాంగ్రెస్ నాయకురాలు మంగమ్మ శివకుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు8(ప్రజాజ్యోతి)** క్రీడల్లో బాలికల ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ అన్నారు. రాగన్నగూడలో షైన్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన యు -17 బాలికల జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఆమె హాజరై క్రీడాకారిణులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ.. బాలికలు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడంతో పాటు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. క్రీడాకారిణులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు తనవంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు. "మన ఆడబిడ్డలు గెలవాలి.. ఎదగాలి.. దేశానికి గర్వకారణంగా నిలవాలి" అని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓర్సు శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, నిర్వాహకులు మధు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికలకు నూతన హాస్టల్ నిర్మించాలి

ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలి

ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్





**చేవెళ్ల, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** చేవెళ్లలోని ఎస్సీ బాలికల హాస్టల్‌కు నూతన వసతి గృహాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల హాస్టల్‌ను సందర్శించిన ఆయన విద్యార్థులు, వార్డెన్‌తో మాట్లాడి వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై వివరాలు సేకరించారు. ప్రస్తుతం హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఎస్సీ బాలికలకు నూతన వసతి గృహం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన హాస్టల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని బేగరి అరుణ్‌కుమార్ హెచ్చరించారు.

# తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాన్ని చాటేలా బోనాల జాతర




**బోయిన్ పల్లి, ఆగస్టు 8.(ప్రజా జ్యోతి):** తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాన్ని చాటేలా బోనాల పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో బోయినపల్లి సీఎంఆర్ పాఠశాలలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు, శనివారం జరిగిన ఈ కార్యాక్రమాన్ని సీఎంఆర్ విద్యాలయాల అధిపతి గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా ఫల్గుణి డైరెక్టర్ ఎస్.కె రెడ్డి తోకలిసి అమ్మవారికి గుమ్మడికాయతో దిష్టి తీసి జాతరను ప్రారంభించారు ఈ క్రమం లో సాంప్రదాయ వస్త్రధారణ లో విద్యార్థినిలు అందమైన చీరలు, లంగా వోణీలు ధరించి తలపై బోనం కుండలతో వేడుకల్లో పాల్గొన్నారు. జానపద నృత్యాల తో అమ్మవారిని కీర్తిస్తూ సాగిన జానపద పాటలు, శివసత్తుల పూనకాలు మరియు పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతిని, పండుగ విశిష్టతను పిల్లలకు తెలియజేసేలా ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యం లో ఉదయం విద్యార్థులు బోనాల తో వారిని వారి నివాసాలనుండి తరలి రావడం తో బోయినపల్లి ప్రాంతం పండుగ వాతావరణం నెలకొన్నది కార్యక్రమం లో పాటశాల ప్రిసిపాల్ సునీత ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు , స్థానికులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో బైకుల చోరీ కేసులు ఛేదించిన ఆర్జీఐఏ పోలీసులు

బాల నేరస్థుడు అరెస్ట్

5 లక్షల విలువైన బైకులు స్వాధీనం



**రాజేంద్రనగర్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ లో వరుస బైక్ చోరీలకు పాల్పడుతూ పోలీసులకే సవాలు విసిరిన ఓ బాల నేరస్థుడని అరెస్టు చేసి అతని వద్దనుండి తొమ్మిది బైక్లను స్వాధీనం చేసుకున్న ఆర్జీఐఏ పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన జె. అఖిరానందన్ (15), రాఘవేందర్ కుమారుడు, ఈ వాహన చోరీ కేసుల్లో నిందితుడిగా గుర్తించారు. బాలుడు ఇంటి వద్దే ఉంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. విచారణలో భాగంగా నిందితుడు హైదరాబాద్ నగరంలోని పలు పోలీస్ స్టేషన్ పరిధుల్లో జరిగిన మొత్తం తొమ్మిది వాహన చోరీ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు తేలింది. వీటిలో ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, గచ్చిబౌలి ఒకటి, టప్పాచబుత్రా ఒకటి, పంజాగుట్ట రెండు, జూబ్లీహిల్స్ ఒకటి, టోలిచౌకి ఒకటి, ఎస్.ఆర్.నగర్ ఒకటి, ఐఎస్ సదన్ ఒకటి ఉన్నాయి. నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న వాహనాల మొత్తం విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసులను ఛేదించిన అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని, జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఆర్జీఐఏ పోలీసులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీఐఏ ఎసిపి శ్రీకాంత్ గౌడ్, ఆర్జీఐఏ సిఐ సంజీవ్, డిఐ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.29 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్, ఆగస్టు 8 ప్రజా జ్యోతి** మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మచ్చబొల్లారం డివిజన్‌లోని అల్వాల్ హిల్స్‌లో రూ.29 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అల్వాల్ హిల్స్‌లోని రోడ్డు నంబర్లు 13, 15లో చేపట్టనున్న ఈ పనులను ఎమ్మెల్యే ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం అల్వాల్ హిల్స్ కమ్యూనిటీ హాల్‌లో కాలనీవాసులతో సమావేశమైన ఎమ్మెల్యే, స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) ఏర్పాటు, తాగునీటి పైప్‌లైన్ల సమస్య పరిష్కారం, సీసీ రోడ్లు అవసరమైన ప్రాంతాల్లో రోడ్డు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీవాసుల విజ్ఞప్తులపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, కాలనీలను అభివృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ రవళి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్రోజ్, అల్వాల్ హిల్స్ వాసులు భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సింగరావు, దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శరణగిరి, సురేష్, అతిక్ పాషా, శిల్ప, వర్ష, హరిత, రేవంత్ రెడ్డి, తిరుమల్, పెంటారెడ్డి, సత్యనారాయణ, సతీష్ తదితరులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్, డిపిఓ, డిఎల్పిఓ, ఎంపీఓ లకు ఫిర్యాదు చేసిన పట్టింపు లేదు

పాలమాకుల మాజీ ఉపసర్పంచ్,బిజెపి నాయకులు సారా హరిందర్ గౌడ్



**రాజేంద్రనగర్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పాలమాకుల మాజీ ఉపసర్పంచ్,బిజెపి నాయకులు సారా హరిందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో విరుద్ధంగా ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గత నెల రోజుల క్రితం కలెక్టర్, డిపిఓ, డిఎల్పిఓ, ఎంపీఓ లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. 111 జీవోలో వెంచర్లకు నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేదని తెలిసినా పాలమాకుల గ్రామంలో మాత్రం యెదేచ్చగా గ్రామపంచాయతి అధికారుల అండదండలతో గ్రామంలోని సర్వేనెంబర్లు 75,76,77,78,117,118,119,221,224 లో ఉన్న వెంచర్లను యదేచ్చగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అనే కుమారుడు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మండల కార్యాలయంలో ఫిర్యాదు చేసినందుకు పట్టించుకోరని అడగడంతో తమకు సంబంధం లేదని చేతులు దులుపుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాలమాకుల గ్రామంలో విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి వారికి సహకరిస్తున్న గ్రామపంచాయతీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

అసెంబ్లీ కన్వీనర్ కటికె నందకిషోర్



**చేవెళ్ల, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్లలో నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని యాత్ర అసెంబ్లీ కన్వీనర్ కటికె నందకిషోర్ పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్లలో యాత్ర మున్సిపల్ కన్వీనర్ డా. మల్గారి వైభవ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో యాత్ర కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే హర్ ఘర్ తిరంగా యాత్రలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్‌రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చేకూరి ప్రవీణ్ రెడ్డి, కృష్ణమోహన్, గణేష్, జై సింహా రెడ్డి, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల జీవన విధానంలో బోనాలకు ప్రత్యేక స్థానం

విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కార్యక్రమాలు

వనస్థలిపురం బ్రాంచ్ నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ భవాని



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే బోనాల పండుగ వేడుకలను వనస్థలిపురంలోని నారాయణ ఈ-టెక్నో అండ్ ఒలింపియాడ్ పాఠశాల శాఖలో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు తెలంగాణ పండుగలు, ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించడంతో పాటు, స్థానిక సంస్కృతి పట్ల మమకారం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బోనాలు, జానపద కళారూపాలు, తెలంగాణ గీతాలు, నృత్య ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థుల ఆటపాటలు, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి భవాని మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల జీవన విధానంలో బోనాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. బోనాల వంటి పండుగల ద్వారా విద్యార్థులకు మన మూలాలు, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం తెలియజేయవచ్చన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాలను గౌరవించే భావనను బలపరుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవి ప్రసాద్, ఈ చాంప్స్ కోఆర్డినేటర్ హెడ్ మహేశ్వరి, ఈ చాంప్స్ కోఆర్డినేటర్ గాయత్రి, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ సుమ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో బోనాల వేడుకలు సందడిగా సాగాయి.

# ఎమ్మెల్యే మెప్పు కొరకే తనపై అసత్య ఆరోపణలు

మల్కారం సహకార సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదు

ఆధారాలు ఉంటే దమ్ముంటే నిరూపించాలి

తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

మల్కారం సహకార సంఘం మాజీ చైర్మన్ బుర్కుంట సతీష్



**రాజేంద్రనగర్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మెప్పు కొరకే తనపై అసత్య ఆరోపణలు మల్కారం సహకార సంఘం మాజీ చైర్మన్ బుర్కుంట సతీష్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో తనపై అసత్య ఆరోపణలు చేస్తూ అవినీతికి పాల్పడ్డాడని మాట్లాడిన దాన్ని ఖండిస్తూ శనివారం నర్కుడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్కారం సహకార సంఘం మాజీ చైర్మన్ బుర్కుంట సతీష్ తీవ్రంగా ఖండించారు. మల్కారం సహకార సంఘం గత 50 ఏళ్ల నుండి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే విధంగా అభివృద్ధి చెందలేదని తాను చైర్మన్ బాధ్యతలు స్వీకరించినంక సహకార సంఘం కార్యాలయం నిర్మించడంతోపాటు షెడ్డు కూడా నిర్మించి ఎంతో అభివృద్ధి చేశానన్నారు. సహకార సంఘంలో ఇప్పటివరకు కూడా ఫిక్స్ డిపాజిట్లు లేవు, గోల్డ్ లోన్లు లేవు ఎలా అవినీతి జరుగుతుందన్నారు. ఇన్చార్జి చైర్మన్ గా ఉన్న మేకల ప్రభు సాగర్ కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. నేను చైర్మన్ గా ఉన్న సమయంలో కూడా ఆయన వైస్ చైర్మన్ గా ఉన్నారు. కానీ ఏ ఒక్క రోజు కూడా సర్వసభ్య సమావేశానికి వచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇప్పుడు కేవలం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మెప్పు కొరకే తనపై నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. 17.50 లక్షల కుంభకోణం చేశారని ఆరోపించడంలో నిజం లేదన్నారు. సహకార సంఘం కార్యాలయం షెడ్డు నిర్మించడం జరిగిందని దానికి సంబంధించిన అన్ని ఎంపీ రికార్డులు ఉన్నాయన్నారు. ఏమైనా ఆధారాలు ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేకే ఆరోపణలు చేస్తున్నారని ప్రభు సాగర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రభుత్వం వచ్చాక మీరు చేసిన అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

# ప్రాథమిక పాఠశాల అభివృద్ధికై హర్యానాయక్ తండా సర్పంచ్ చేయూత



**తలకొండపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని హర్యానాయక్ తండాలోని ప్రాథమిక పాఠశాల పరిస్థితులను హర్యానాయక్ తండా సర్పంచ్ కోర్ర శిరీష కృష్ణ నాయక్ శనివారం పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల మెయిన్ రోడ్డుకు 10 ఫీట్లు దిగువన ఉండడం వలన వర్షాకాలంలో నీరు నిలిచి విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ విషయాన్ని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కోర్ర శిరీష కృష్ణ నాయక్ పాఠశాల ఆవరణలో మట్టి పనులు, ఆట స్థలం చదును పనులను స్వయంగా చేపట్టారు. వర్షాకాలంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పాఠశాలను చదును చేయడంపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు సర్పంచ్ కు అభినందనలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామ పంచాయతీ తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని సర్పంచ్ కోర్ర శిరీష కృష్ణ నాయక్ తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి అవసరాలను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రామంలోని ప్రతి పిల్లవాడు చదువుకోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు దశరథం, శారద, పంతు వెంకటేష్, నాయకులు వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ వర్షపు నీటికి దారి ఎక్కడ?

**సొసైటీ బ్యాంకు ముందు నిలిచిపోతున్న వర్షపు నీరు**

**బైక్‌పై వెళ్తూ కిందపడుతున్న వాహనదారులు**

**అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు స్థానికుల ఆవేదన**



**బషీరాబాద్, ఆగస్టు 8, ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండల కేంద్రంలోని నవాంధ్ర సొసైటీ బ్యాంకు ముందు వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా సొసైటీ బ్యాంకు ఎదుట నీరు నిలిచిపోయి బయటకు వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో రోజుల తరబడి ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం పాఠశాల విద్యార్థులు, రైతులు, మండల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఇదే మార్గంలో సొసైటీ బ్యాంకు,తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, సమైక్య భవనం రైతు వేదిక పాఠశాలలు తదితర కార్యాలయాలు ఉండటంతో ప్రజల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వర్షపు నీరు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నీటిలో నుంచి వెళ్లే క్రమంలో కొందరు అదుపుతప్పి కిందపడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షపు నీరు వెళ్లేందుకు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, నిలిచిపోయిన నీటిని తొలగించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన ప్రాంతంలో సమస్య ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పరిగి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం

**99 శాతం పూర్తి.. మరో రెండు రోజుల్లో 100 శాతం పూర్తి చేస్తాం**

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ, పరిగి నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ జంగా రెడ్డి**



**పరిగి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** పరిగి నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ 99 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను మరో రెండు రోజుల్లో 100 శాతం పూర్తి చేస్తామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, పరిగి నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ జంగా రెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్, పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని అర్హత కలిగిన ఓటర్లు వెంటనే ఫారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కుటుంబాలు తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి సహకరించిన ప్రజలకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు, బూత్ స్థాయి శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, రాజపుల్లారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అశోక్, కౌన్సిలర్ ఏజాజ్, కో–ఆప్షన్ సభ్యులు అక్బర్, ఎన్రోలర్లు నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో కార్డెన్ సర్చ్ సక్సెస్

**65 ద్విచక్ర వాహనాలు,**

**3 ఆటోలు, 56 మద్యం బాటిళ్ల స్వాధీనం**

**ఎస్పీ ఆదేశాలతో కమ్యూనిటీ కాంటాక్ట్ పై ఫోకస్**

**వివరాలు వెల్లడించిన తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య**





**తాండూరు ఆగస్టు 8 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం మాణిక్ నగర్ లో శనివారం నిర్వహించిన కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ గౌడ్ నేతృత్వంలో సక్సెస్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాణిక్ నగర్, మున్సిపల్ క్వార్టర్స్ ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (సిఎఎస్ఓ ) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ గౌడ్ నేతృత్వంలో తాండూరు సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది,అలాగే ఏఆర్ పార్టీ సిబ్బంది పాల్గొని అనుమానాస్పద వ్యక్తులను గుర్తుతెలిపి తో పాటు. పలు వాహనాలు అక్రమ కార్యకలాపాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించామన్నారు. అనుమానిత వ్యక్తులను గుర్తించడం కోసం పాపిలాన్ పరికరాన్ని ఉపయోగించి పరిశీలన చేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా రెండు కాలనీలలో కూడ 65 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలు,56 మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించిన పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు ఇతర రికార్డులను పరిశీలించిన అనంతరం, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నారు.వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రకటించారు. ఈ తనిఖీల్లో గుర్తించిన వాహనాల పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు నేరాల నియంత్రణ, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నాను. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు చేపట్టే కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్, పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ లోకి చెందిన సిబ్బంది

# భవాని నగర్‌లో 250 ఎం ఎం, ఎస్ డబ్ల్యూ జి మెయిన్‌లైన్‌కు తక్షణ అనుమతి ఇవ్వాలి

**. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు వినతి**



**బోయిన్‌పల్లి, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని భవాని నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు 250 మిల్లీమీటర్ల వ్యాసం గల ఎస్ డబ్ల్యూ జి మెయిన్‌లైన్‌ను తక్షణమే మంజూరు చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు.ఈ మేరకు ఆయన హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఆపరేషన్స్ డైరెక్టర్ (××) కు లేఖ రాశారు. బోయిన్‌పల్లి సర్కిల్ పరిధిలోని 8-6-252/దీ నుంచి 8-6-279/టూ వరకు భవాని నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి వార్డు ప్రాంతంలో 250 మి.మీ. వ్యాసం గల ఎస్ డబ్ల్యూ జి మెయిన్‌లైన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం అత్యంత అత్యవసరంగా ఉందని లేఖలో పేర్కొన్నారు.ఈ పనికి సుమారు రూ.3.25 లక్షల అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. వర్షాలు, వరదల సమయంలో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో, మురుగునీటి నిల్వల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్త ఎస్ డబ్ల్యూ జి మెయిన్‌లైన్ ఏర్పాటు చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ డ్రైనేజీ పనులు పూర్తయితే ప్రాంత ప్రజలకు మురుగునీటి సమస్య నుంచి ఉపశమనం కలగడంతో పాటు ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత, సౌకర్యవంతమైన జీవనానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పనులకు తక్షణ అనుమతులు మంజూరు చేసి త్వరగా ప్రారంభించాలని ఆయన అధికారులను కోరారు.

# నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్ వెంకటేష్ మహారాజ్





**బషీరాబాద్, ఆగస్టు 8, ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండల కేంద్రంలోని 9వ వార్డులో ఎన్నో సంవత్సరాలుగా పనిచేయకుండా ఉన్న బోరుకు సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో 9వ వార్డు ప్రజల నీటి కష్టాలు తీరాయి.బోరుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరా పునరుద్ధరించడంతో వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు సర్పంచ్ వెంకటేష్ మహారాజ్‌కు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రోహిత్ మహారాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించినందుకు వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్, కాజమీయా వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మార్కెట్ కమిటీ

**చైర్మన్‌గా వడ్డే శ్రీనివాస్**

**వైస్ చైర్మన్‌గా షేక్ ఖాసిం**



**తాండూరు ఆగస్టు 8 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వడ్డే శ్రీనివాస్,వైస్ చైర్మన్‌గా షేక్ ఖాసిం లను నియమించగా,కమిటీ సభ్యులుగా పి. రామచంద్ర రెడ్డి, షేక్ ఇస్మాయి ల్,ఈడిగి నర్సయ్య,రాథోడ్ బందెమ్మ,డప్పు నర్సింలు,మంగలి మల్లయ్య,పి. సత్యనారాయణ రెడ్డి, ఉప్పల్లి నర్సింలు,ఈ రాజేశ్వర్ గౌడ్, కుమ్మరి శంకరప్ప,కే.ఆదిత్య కుమార్,కృష్ణ కుమార్ లను నియమించడంతో స్థానిక రైతులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తన పైన నమ్మకం ఉంచి తనకు మరోసారి తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం కల్పించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి రుణపడి ఉంటానని నూతనంగా ఎంపికైన మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ చెప్పారు.

# శిల్పారామంలో ఘనంగా గురు వందనం--2026





**శేరిలింగంపల్లి,ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** కందుల కూచిపూడి నాట్యాలయం, శిల్పారామం సంయుక్త ఆధ్వర్యంలో గురు పూర్ణిమ, నాట్యాలయం 13వ వార్షికోత్సవం సందర్భంగా గురు వందనం--2026 కార్యక్రమం శిల్పారామం ఆంఫీథియేటర్‌లో ఘనంగా నిర్వహించబడింది. భారతీయ గురు--శిష్య సంప్రదాయానికి అంకితమైన ఈ కార్యక్రమంలో గురు రవి కూచిపూడి శిష్యులు అందించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.సంప్రదాయం, భక్తి, నృత్య నైపుణ్యం సమన్వయంతో సాగిన ఈ ప్రదర్శనలు భారతీయ శాస్త్రీయ నృత్య వైభవాన్ని ప్రతిబింబించాయి.ఈ సందర్భంగా ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు డా.వేదాంతం సత్య నరసింహ శాస్త్రి కి గురు వందనం సమర్పించి, శాస్త్రీయ నృత్య రంగానికి వారు అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్తలు,నాట్య గురువులు, కళాకారులు,సినీ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారతీయ శాస్త్రీయ కళలను పరిరక్షించడం,గురు--శిష్య సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి కళాకారుడి బాధ్యత అని పేర్కొన్నారు.యువతలో భారతీయ సంస్కృతి,సంప్రదాయ కళల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.
కళాభిమానులు,తల్లిదండ్రులు, ఆహ్వానితులతో కళకళలాడిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ వేడుకకు సహకరించిన అతిథులు, కళాకారులు, తల్లిదండ్రులు,పోషకులు మరియు ప్రేక్షకులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ



**చేవెళ్ల, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి):** దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా భార్య లావణ్య పుట్టినరోజు సందర్భంగా చేవెళ్లలోని హనుమాన్ ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకలను భక్తులకు అన్నప్రసాదం అందించేలా నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు పాటి దామోదర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఈ రోజు షాబాద్ మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా అభియాన్--2026 సన్నాహక సమావేశం

**షాబాద్ అగస్ట్ 08(ప్రజాజ్యోతి )**షాబాద్ మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న "హర్ ఘర్ తిరంగా అభియాన్--2026" సన్నాహక సమావేశం హర్ ఘర్ తిరంగా యాత్ర కన్వీనర్ శ్రీ కూతురు మహేందర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

**"ప్రతి ఇంటిపై జాతీయ జెండా -- ప్రతి గుండెలో దేశభక్తి...!"**

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్--2026ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుదాం అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద కిశోర్ హాజరై, హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తి మరియు జాతీయ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షాబాద్ మండలంలో హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఏర్పాట్లు మరియు ప్రజల భాగస్వామ్యంపై నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ బీజేపీ అధ్యక్షులు కిరణ్, కో-కన్వీనర్ లింగాల మహేందర్ పాల్గొన్నారు.

ఈ కార్యమంలో సీనియర్ నాయకులు రాము , ప్రధాన కార్యదర్శి హరీష్, విజయ్, అనంతం, రమేష్, రవిగౌడ్, విక్రమ్ వివేక్, రవి, శ్రీశైలం, రవి, శివ తదితరులు పాల్గొన్నారు

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో నిరసన కార్యక్రమం విజయవంతం చేయండి

**ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి**

**శంషాబాద్ లోని జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం**

**రాజేంద్రనగర్, ఆగష్టు 08 (ప్రజా జ్యోతి)** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో నిరసన కార్యక్రమం విజయవంతం చేయబడని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి, జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ పిలుపునిచ్చారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్స్ సమావేశము జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన అన్ని మండల కేంద్రాలలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ బరో కార్యక్రమాన్ని నిరసనలు ర్యాలీలతో నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. పోరాడి సాధించకుండా 44 రకాల చట్టాలను మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ నాలుగు కోడ్ లు గా తీసుకువచ్చి మొత్తం కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. ఒకపక్క కార్మిక వర్గం 13 సంవత్సరాలుగా హక్కుల కోసం పోరాటం చేస్తుంటే మోడీ మాత్రం కార్మిక వర్గాన్ని పట్టించుకోకుండా సమస్యలు పరిష్కరించకుండా చోద్యం చూస్తూ ఉన్నాడు అని అందుకే

కార్మిక వర్గం అంత సంఘటితం కావాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ పబ్బతి లక్మన్, వెంకన్న, రాములు, నాగరాజు, మునీశ్వరి తదితరులు పాల్గొన్నారు

# చిలుకూరులో బోనాలకు ముస్తాబైన దేవాలయం

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్**

**భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా ముందస్తు చర్యలు**

**మొయినాబాద్, ఆగష్టు 08 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు వార్డులో ఆదివారం నిర్వహించనున్న బోనాల పండుగకు దేవాలయం ముస్తాబైంది. బోనాల సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, మున్సిపల్ సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి బోనాల ఏర్పాట్లను దగ్గర ఉండి పరిశీలించారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, భక్తుల రాకపోకలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వైస్ చైర్మన్ తెలిపారు. ఆలయ పరిసరాల్లో పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, భక్తులు సౌకర్యవంతంగా అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పండుగ రోజున భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్ తదితర అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. బోనాల పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు, భక్తులు నిర్వాహకులకు సహకరించాలని గరుగు రాజు ముదిరాజ్ కోరారు. బోనాల



సందర్భంగా చిలుకూరు వార్డులో ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది.

# బడుగు బలహీన వర్గాల ప్రజలు పండగల సాయన్నని ఆదర్శంగా తీసుకోవాలి

**రాజకీయ చైతన్యంతో ముందుకు వెళ్లాలి మైపాల్ ముదిరాజ్**

**కుల్కచర్ల మండలం ( ప్రజా జ్యోతి )** ఆగస్టు 8 కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు చంద్రలింగం అధ్యక్షతన ఘనంగా పండుగల సాయన్న జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా కులకచర్ల గ్రామ సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య ముదిరాజ్ గాదె మహిపాల్ ముదిరాజ్, చేనిమిళ్ల రామచంద్రయ్య, బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ మాట్లాడుతూ పండుగల సాయన్న పాలమూరు ప్రాంతానికి చెందిన వీరుడిగా ప్రసిద్ధి చెందారు. ఆయన మేరుగోనిపల్లె గ్రామంలో పేద తెనుగు కుటుంబంలో జన్మించారు. చిన్నతనం నుంచే పేదరికాన్ని అనుభవిస్తూ కుటుంబంతో కలిసి తోట పనులు చేసేవారు..

పేదల కోసం పోరాటం

ఆ కాలంలో ధనవంతులు, భూస్వాములు, పెత్తందారులు



మరియు అధికారుల దోపిడీకి వ్యతిరేకంగా సాయన్న నిలబడ్డాడడు. అన్యాయంగా సంపాదించిన సంపదను తీసుకుని పేదలు, నిరుపేదలు, ఆకలితో ఉన్న ప్రజలకు పంచేవాడు. అందుకే ప్రజలు ఆయనను దొంగగా కాకుండా పేదల పక్షాన నిలిచిన వీరుడిగా భావించారు..సాయన్న పేరు నిజాం పాలనా కాలంలో అధికారులకు సవాలుగా మారిందని ఆయనను పట్టుకోవడానికి పోలీసులు నిఘా పెట్టి, చివరకు కుట్రపన్ని అకారణంగా అయినను చంపినారు..ప్రజల హృదయాల్లో పేదలకు అండగా నిలిచిన వ్యక్తిగా ఆయనను ప్రజలు స్మరించుకుంటున్నారు.

# సిసి కెమెరాలు ఏర్పాటుకు అక్కంపల్లిసర్పంచ్ లక్ష్మిరాములు రూ.60 వేల విరాళం

**యాలాల ఆగస్టు 8 ప్రజా జ్యోతి** గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని అక్కంపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ ర్యాలపేట లక్ష్మి రాములు ముందుకు వచ్చారు.గ్రామంలో మొత్తం 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి రూ. 1.55 లక్షలు అవసరం కాగా,అందులో భాగంగా సర్పంచ్ ర్యాలపేట లక్ష్మిరాములు గురువారం రూ. 60 వేల విరాళాన్ని అందజేశారు.గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తున్న సర్పంచ్ ర్యాలపేట లక్ష్మి రాములు,దాసరి శ్రీనివాస్‌లకు పోలీసుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించేలా ఢిల్లీ గ్లోబల్ పాఠశాలలో బోనాల ఉత్సవాలు





**మేడ్చల్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించేలా బోనాల పండుగను జీడిమెట్ల విలేజ్ లోని ఢిల్లీ గ్లోబల్ స్కూల్లో శనివారం వైభవంగా నిర్వహించారు పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించగా విద్యార్థి విద్యార్థినులు సాంప్రదాయ వస్త్రాదరణలో బోనాలు ఎత్తుకొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. డప్పు చప్పులు, జానపద నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నాగూర్ బాబు మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను గొప్పదనాన్ని చాటిచెప్పే ఆధ్యాత్మిక పండుగ అని పేర్కొన్నారు. ఈ పండుగ తెలంగాణలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మన సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పిందని అన్నారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాకుండా సాంస్కృతి సాంప్రదాయాలలో, సంస్కారంలో ముందుండాల తమ మూలాలను సాంస్కృతిక విలువలను పరిరక్షిస్తూ సమాజానికి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు, విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, భక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి పాఠశాల డైరెక్టర్ నాగూర్ బాబు, శశికాంత్ శర్మ, ప్రిన్సిపల్ అశ్విని, టీచర్స్, బోధ నేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో ఏదైనా సాధ్యమే

**రెండు సంవత్సరాలు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు**

**మేడ్చల్ జోన్ ఏసీపీ సిహెచ్. శంకర్ రెడ్డి**





**మేడ్చల్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** జీవితంలో పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని మేడ్చల్ జోన్ ఏసీపీ సిహెచ్. శంకర్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు రెండేళ్ల పాటు కష్టపడి చదివితే ఉజ్వలమైన భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని ఆయన సూచించారు. మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం శ్రీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ సిహెచ్. శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనపై దృష్టి సారించాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ముందుగానే నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని అన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల సూచనలు పాటిస్తూ విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న సామాజికవేత్త మంజులాదేవి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, గురువుల బోధనను శ్రద్ధగా వినాలని మంచి బాటలో నడవాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునే మంచి తరుణమని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల నృత్యాలు, పాటలు, ఇతర కళా ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎస్ ఐ భానుచందర్ గౌడ్, కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్ ఆగష్టు 8(ప్రజా జ్యోతి )** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాల వద్ద నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ( ట్రస్మా ) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. జగద్గిరిగుట్ట మగ్దుం నగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజానీకం అత్యధికంగా నివసించే జగద్గిరిగుట్ట లాంటి ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీజన్ వ్యాధులు అత్యధికంగా ప్రబలే అవకాశం ఉన్న ప్రస్తుత వాతావరణం లో ఈ శిబిరం మరింత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల చెందిన వైద్య బృందం విద్యార్థులకు, స్థానికులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో పద్మావతి నీలంశెట్టి, లయన్ జీత్, సుబ్రహ్మణ్యం రమేష్ బాబు, నర్సిములు, భాషా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కిందపడిన బారికేడ్లను సరిచేసిన సాయిపేట శ్రీనివాస్

**మేడ్చల్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో రహదారిపై నూతనంగా నిర్మించిన మ్యాన్‌హోల్‌కు అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్లు కిందపడిపోవడంతో వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ వెంటనే స్పందించి, కిందపడిన బారికేడ్లను స్వయంగా పైకి లేపి సరిచేశారు. రాత్రి వేళల్లో మ్యాన్‌హోల్ ప్రాంతంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా బారికేడ్లను సక్రమంగా ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యను అధికారులు వచ్చే వరకు వేచి చూడకుండా తక్షణమే పరిష్కరించిన సాయిపేట శ్రీనివాస్‌ను స్థానికులు అభినందించారు.



## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు

**కరీంనగర్ :** పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం స్కూల్ క్యాబినెట్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు క్రీడలు, క్రమశిక్షణ, సాంస్కృతిక విభాగాల లీడర్లు, డిప్యూటీ లీడర్లను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇ-బ్యాలెట్ విధానంలో ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే బూత్, ఎన్నికల, ప్రిసైడింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించడం విశేషం. ముఖ్య అతిథులుగా ఏసీపీ తంగేళ్ల ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సుగాటి కోటేశ్వర్ రావు, విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు హాజరై విద్యార్థులకు నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని అతిథులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్ తదితరులు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శతచండీ యాగంతో ఇందూరు పావనం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**ఇందూరు:** శత చండీయాగంతో ఇందూరు పావనమైందని, లోక కళ్యాణార్థం యాగం చేయడం అద్భుతమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన శత చండీయాగం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ యాగంతో ఎల్ నినో పరిస్థితులను అధిగమించి మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల యాగం ఫలితం మొదటి రోజే చూశామని సమృద్ధిగా వర్షం కురిసిందని గుర్తు చేశారు. రైతు బాగుంటే అందరూ బాగుంటారని, దేశం బాగుంటందన్నారు. హిందూ ధర్మంలో మాత్రమే "సర్వే జన సుఖినో భవంతు" అని అంటారని, అందరికోసం వేడుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యాగం నిర్వహణకు కృషి చేసిన అన్ని సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రొంపి కుంటలో చేనేత దినోత్సవం.

**కమాన్ పూర్ :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు నేత ఆధ్వర్యంలో "ఆత్మీయ సన్మాన కార్యక్రమం" శుక్రవారం రాత్రి రొంపికుంటలోని పద్మశాలి భవనంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఇటీవల నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, రామగుండం కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం డైరెక్టర్ కుందారపు శంకర్ లను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించి ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట, నాగారం, గొల్లపల్లి, సిద్ధిపల్లి, జూలపల్లి, కల్వచర్ల, నాగెపల్లి గ్రామాలకు చెందిన పద్నాలుగు మంది పద్మశాలి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిపి శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కల్వచర్లకు చెందిన వేముల చరత్ చంద్ర 576 మార్కులతో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన పద్మశాలి కుల బంధువులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చేనేత వృత్తిని కాపాడుకోవడంతో పాటు విద్యలో పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తున్న కుందారపు బాపు సేవలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, సాయిరి మహేందర్, డివిజన్ ఉపాధ్యక్షులు భీముని వెంకటస్వామి, మాజీ సర్పంచి/మాజీ జడ్పీటీసీ ఎల్లే రామ్మూర్తి, రామగిరి కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం, జర్నలిస్ట్ మాటేటి కుమార్, జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కూచన మల్లయ్య మహర్షి ఓదెల పద్మశాలి మండల అధ్యక్షులు పర్ష రమేష్, సిద్ది పల్లె సర్పంచ్ శ్రీమతి బంగారు కళ్యాణి మహేష్, చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ కౌన్సిలర్ ములుకుంట్ల కృష్ణస్వామి, మాజీ సర్పంచులు రామ్ రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ గుండేటి శ్రీమూర్తి, వార్డు సభ్యులు కొండి అనిల్, కనుకుంట్ల రాజేందర్, మానాల ప్రభాకర్, వేముల వెంకటేశం, మెరుగు శ్రీనివాస్, తదితర నాయకులు మరియు పెద్దఎత్తున కుల బంధువులు పాల్గొన్నారు.

## అడవి కుందేలను వేటాడిని నలుగురు అరెస్ట్

### నిందితుల ఇంట్లో సోదాలు.. మృత కుందేలు స్వాధీనం

**తాండూర్ :** అడవి కుందేలును వేటాడిని ఘటనపై అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. తాండూర్ మండలం తంగళ్లపల్లి గ్రామంలో అందిన సమాచారం మేరకు మండిగ శ్రీకాంత్ ఇంట్లో అటవీ అధికారులు సోదాలు నిర్వహించగా మృతిచెందిన అడవి కుందేలు లభ్యమైంది.అనంతరం శ్రీకాంత్ను విచారించగా.. కొత్తపల్లి గ్రామంలో టెకం రమేష్, బండి కార్తీక్, దూల రాకేష్తో కలిసి అడవి కుందేలును హతమార్చి తంగళ్లపల్లికి తీసుకువచ్చినట్లు అధికారుల విచారణలో వెల్లడైనట్లు తెలిపారు.దీంతో నలుగురిని అదుపులోకి తీసుకున్న అటవీ అధికారులు కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం బెల్లంపల్లి రేంజ్ కార్యాలయానికి తరలించారు.ఈ దాడిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కే. గౌరీ శంకర్, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎం. రాజమణి, టీ. గోపికృష్ణ పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి.. బోనాల పండుగ వేడుకలు

**కమాన్ పూర్ :** తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సంప్రదాయ పండుగ బోనాలు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగను లిటిల్ మాస్టర్స్ స్కూల్ ? రొంపికుంటలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాల విశిష్టతను తెలియజేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను చిన్నారులకు పరిచయం చేసి, వాటి గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించడం జరిగింది. స్కూల్ కరస్పాండెంట్: జంగిలి మల్లేష్ యాదవ్ కొయ్యడ కుమార్ యాదవ్ రజిత కొమలత స్వాతి శృతి భాగ్యలక్ష్మి నిరోష ప్రవళిక అంజలి పాల్గొన్నారు.

## గేదె అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

**తాండూర్:** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రేచిని గ్రామానికి చెందిన గోగర్ల ప్రవీణ్ (26) మృతి చెందాడు.తాండూర్ ఎస్సై ప్రసాదరావు తెలిపిన వివరాల ప్రకారం ప్రవీణ్ తాండూర్ ఐబీ నుంచి మోటార్‌సైకిల్‌పై రేచిని గ్రామానికి వెళ్తుండగా ఎన్టీఆర్ కాలనీ దాటిన అనంతరం గేదె అడ్డుగా రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ప్రవీణ్ మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి తండ్రి గోగర్ల రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాదరావు తెలిపారు. మృతుడు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడని, ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు.

## ఘటం కార్యక్రమంలో పాల్గొన్న ముద్దం నర్సింహ యాదవ్

### అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



**బోయిన్‌పల్లి, ఆగస్టు 8.(ప్రజా జ్యోతి):** ఆషాఢ బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి శాంతినికేతన్ కాలనీ కల్లు కాంపౌండ్‌లో పిట్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఘటం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు, స్థానికులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దేశానికి వెన్నుముక లాంటివారు

### దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తుంది

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల దేపల్లే కుమారస్వామి గౌడ్



**నందిగామ, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతే రాజు అనే నివాదంతో రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్ అన్నారు. శనివారం నందిగామ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముక లాంటివారని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. నూతనంగా ఎన్నికైన సహకారం సంఘం చైర్మన్లు చేగూరు బుచ్చయ్య, నందిగామ వెంకట్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జంగ నరసింహ, డైరెక్టర్లు సాకలి నరసింహ, శ్రీశైలం, అంజయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**మేడ్చల్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డు సైదోనిగడ్డ తాండాలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం పురపాలక సంఘం చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్, స్థానిక కౌన్సిలర్ రజిత రాజేందర్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడటంతో స్థానికులకు మురుగునీటి సమస్యలు తగ్గనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, స్థానిక కౌన్సిలర్ మలోత్ రజిత రాజేందర్ నాయక్‌తో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరారు.

## న్యాయం చేయకపోతే సూసైడ్... జీవితాన్ని మార్చేసినా ఒక్క పోస్ట్...

**తిరుపతి :** సోషల్ మీడియాలో నాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టినందుకు తనను కిడ్నాప్ చేసి భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అనుచరులు కిడ్నాప్ చేసి చితకబాదారని రాజంపేటకు చెందిన మణి అనే బాధితుడు ప్రెస్‌మీట్ పెట్టాడు. నేటి ఈ కేసులో తనకు న్యాయం జరగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం న్యాయం చేయకపోతే జగన్ ఇంటి ముందే ఆత్మహత్య చేసుకోవాల్సి ఉంటుందని ప్రకటించారు. బాధితుడు పత్తిమణి తెలిపిన వివరాలు ప్రకారం 2023 జూన్11న ఈ ఘటన జరిగింది. అప్పట్లో అధికార పార్టీలో ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. నారా లోకేష్, పవన్ కల్యాణ్‌ను తిరుపతిలో అడుగు పెట్టనివ్వబోమని వార్నింగ్ ఇచ్చారు. దీనికి స్పందించిన రాజంపేటకు చెందిన పత్తిమణి... రియాక్ట్ అయ్యాడు. ఇది రాచరిక పాలన కాదు, ప్రజాస్వామ్యం. ఎవరైనా ఎక్కడికైనా వెళ్లవచ్చు. అని కామెంట్ చేశాడు. ఈ చిన్న వ్యాఖ్యే జీవితాన్ని మార్చేసిందని అంటున్నారు. రాజంపేటలోని ఓ హోటల్‌లో టీ తాగుతున్న తనను భూమన అనుచరులు సుమారు 14 మంది మాటువేసి పట్టుకున్నారని చెప్పాడు. కళ్లల్లో కారం కొట్టి, ఇనుప రాడ్లతో విచక్షణారితంగా చితకబాది, కారులో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని వివరించాడు. 2023 జూన్ 11 ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3 గంటల మధ్య జరిగినట్టు బాధితుడు చెబుతున్నాడు. తనను తీసుకెళ్లి ఓబులవారిపల్లి ప్రాంతానికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. కేవలం రాజకీయ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకే ఈ దాడి జరిగినట్టు బాధితుడు పేర్కొన్నారు. " మా గురించి కామెంట్ పెట్టడానికి నీకు ఎంత ధైర్యం' అంటూ కులం పేరుతో దూషిస్తూ తన ప్రాణాలు తీయడానికి ప్రయత్నించారని పత్తిమణి ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నాప్ చేసిన తర్వాత నిందితులు భూమన కరుణాకర్ రెడ్డికి వీడియో కాల్ చేశారని, ఆ కాల్‌లో పత్తిమణి రక్తసిక్తమైన స్థితిని చూపించారని బాధితుడు వివరించాడు.

## ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ఘన స్వాగతం

### విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కాంగ్రెస్ శ్రేణుల సందడి









**చేవెళ్ల, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):**విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి చేరుకున్నారు. పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాలే యాదయ్యకు స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావడంతో విమానాశ్రయంలో సందడి నెలకొంది. ఎమ్మెల్యే స్వదేశానికి తిరిగి రావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించింది.

## ఎల్బీనగర్ ప్రజలకు అంబికా శ్రావణి కనిష్క బోనాల శు భాకాంక్షలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)** ఎల్. బీ. నగర్ నియోజకవర్గంలో వైభవంగా జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా స్థానిక ప్రజలకు అంబికా, శ్రావణి, కనిష్క ఘనంగా బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ సాంప్రదాయ వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను చాటాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆ అమ్మవారిని ప్రార్థించారు.

## సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజీ - ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం



**మేడ్చల్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో వ్యవస్థాపకత, స్టార్టప్ ఇంక్యుబేషన్, ఆవిష్కరణలు, పరిశోధన, అంతర్జాతీయ సహకార అవకాశాలను ప్రోత్సహించే లక్ష్యంతో మేడ్చల్ జిల్లా మైసమ్మ గుడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల అలాగే ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకునామని కళాశాల యాజమాన్యం శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఫౌండర్, చైర్మన్ డా. జె.ఏ. చౌదరి, జేఎన్‌టీయూహెచ్ సీనియర్ ప్రొఫెసర్, డైరెక్టర్ అకడమిక్ అండ్ ప్లానింగ్ ప్రొఫెసర్ వి. కామాక్షి ప్రసాద్ సమక్షంలో ఈ ఒప్పంద కార్యక్రమం జరిగింది. కళాశాల చైర్మన్ టి. బాలా రెడ్డి, సెక్రటరీ టి.వి. రెడ్డి, డైరెక్టర్లు టి. సరోజా రెడ్డి, టి. అనురాగ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె. వెంకట రావు, డీన్ డా. గౌతమ్ మామిడిశెట్టి, ఐఐసీ లీడ్ కోఆర్డినేటర్ డా. కె. రాజీవ్, ఐఎస్ఎఫ్ లీడ్ కోఆర్డినేటర్, ఇన్ఫినిట్రాన్ ఏఐ వ్యవస్థాపకుడు సాయి పాల్గొన్నారు. ఒప్పందంలో భాగంగా స్టార్టప్ మెంటార్‌షిప్, ఇంక్యుబేషన్, పరిశోధనా ప్రాజెక్టులు, నాలెడ్జ్ షేరింగ్, సదస్సులు, సెమినార్లు, గ్లోబల్ ఫండింగ్ అవకాశాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలపై ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. ఈ భాగస్వామ్యం విద్యార్థులకు నిపుణుల మార్గదర్శకత్వం, స్టార్టప్ అభివృద్ధి, పరిశోధనతో పాటు అంతర్జాతీయ అవకాశాలను అందించడంలో కీలకంగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## మహిళల భద్రతపై అవగాహన కల్పించాలి

### కార్ఖానా పోలీస్‌స్టేషన్‌లో 'మీ సురక్ష -- సహచరి' కార్యక్రమం



**బోయిన్ పల్లి,ఆగస్టు 8.(ప్రజా జ్యోతి):** మహిళల భద్రత, ప్రజల భాగస్వామ్యంతో నేరాల నియంత్రణే లక్ష్యంగా మల్కాజిగిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మీ సురక్ష -- సహచరి' కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా కార్ఖానా పోలీస్‌స్టేషన్‌లో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, రోడ్డు భద్రత, మహిళల చట్టపరమైన హక్కులు, పోలీసు సేవలపై అధికారులు అవగాహన కల్పించారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు లేదా భద్రతా సమస్యలు కనిపిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.మహిళలు 'కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్లు'గా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో త్రిముల్ఘెరీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్‌రాజు పాల్గొని రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగంపై వివరించారు. కార్యక్రమంలో పి. రమణయ్య, అడిషనల్ ఇన్‌స్పెక్టర్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ త్రిముల్ఘెరీ, కార్ఖానా పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, కార్ఖానా డివిజన్ ఏసీపీతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పొందిన అవగాహనను కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేసి సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని అధికారులు సూచించారు.

# మోత్కూర్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



**దోమ ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకను సర్పంచ్ ఆనంద్ కుమార్,జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్ మరియు గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఆనంద్ కుమార్,జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్ మరియు గ్రామ యువకులు మాట్లాడుతూ...పండుగ సాయన్న ఆనాటి భూస్వాములను,పెత్తందారులను,ఎదిరించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతోమంది కి వివాహాలు,అన్నదాన కార్యక్రమాలు చేసేవాడని,పండుగ సాయన్న ఏ పల్లెకు,ఏ ఊరుకి పోయిన పండుగ ల ఉండేదని కావున పండుగ సాయన్న అని పేరు గడించిండన్నారు.అప్పుడు ఉన్న పెత్తందారులు,భూస్వాములు కుట్రపన్ని సాయన్న ను చంపించారన్నారు.కాని ఆయన బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కనుకా నేటితరం యువత ఆయన లాగా దేహ దారుఢ్యం పెంపొందించుకొని,ఆయన ఆశయాలను స్పూర్తి గా తీసుకుని సమాజ అభ్యున్నతి కై తమ వంతు
కృషి ప్రతి ఒక్కరూ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్,జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్ మరియు దోమ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్,,దోమ మండల బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు మేకల గోవర్ధన్,మోత్కూర్ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి గోపాల్ గౌకు,వి.రాఘవేందర్ రెడ్డి (కాంగ్రెస్ నాయకులు) మాజీ సర్పంచ్ ఎర్ర సారంగి,ప్రొపెసర్ రవికుమార్ మాల మరియు మోత్కూర్ ముదిరాజ్ సంఘం సీనియర్ సభ్యులు గూళ్ళ గుర్రప్ప,గుండుమల్ల మొగులయ్య,ఎడ్ల చెన్నయ్య,జీడి లింగయ్య,బుదారపు విఠలయ్య, వెంకటయ్య ,గెరిగెంటి చంద్రయ్య, రాములు,హుస్నావాద క్రిష్ణయ్య,మరియు ముదిరాజ్ సంఘ యువ సభ్యులు సంపెల్లి మల్లేష్,సైదుగారి చంద్రకాంత్(కానిస్టేబుల్),సైదుగారి శివ కుమార్,బోయిని కిరణ్,ఎడ్ల శ్రీనివాస్ (ఎలక్ట్రికల్ ఎంప్లాయ్),సంపెల్లి చెన్నయ్య (వార్డు మెంబర్),ఎండి.సర్దార్ (వార్డు మెంబర్ ), అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్ర రమేష్,బుదారపు హన్మంతు,కేశవులు,తిర్మలి క్రిష్ణయ్య,మరియు కటికె శ్రీనివాస్,కె.రామలింగం,మంగళి క్రిష్ణయ్య,దోమ నర్సింలు (బిజెపి నాయకులు) ,చాకలి అంజనేయులు,రంగంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిచ్చల్ గ్రామంలో ఘనంగా పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ.





**దౌల్తాబాద్ ఆగస్టు, 08(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలం లోని బిచల్ గ్రామంలో పండుగ సాయన్న విగ్రహాన్ని రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిన్న రాములు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చేన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న బహుజనుల పోరాట స్ఫూర్తి ప్రదాతగా కొనియాడారు,
నిజాం పరిపాలన కాలంలో పేద ప్రజలు తిండి లేక అల్లాడుతున్న సమయంలో మరోవైపు దొరలు భూస్వాములు గ్రామాలపై పెత్తనం చెలాయిస్తూ పేదల పాడి పంటలను భూములను దోచుకుంటూ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసేవారని తెలిపారు, ఈ దోపిడీని, అన్యాయాన్ని సహించలేని పండుగ సాయన్న తన సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యపరిచారని అన్నారు,ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలకు అండగా నిలిచి దొరల గడీలపై దాడులు చేసి సంపదను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిపెట్టిన ధైర్యశాలి పండుగ సాయన్న అని సర్పంచ్ సాయప్ప ముదిరాజ్ కొనియాడారు. పేదల పక్షాన నిలబడి దొరల ఆధిపత్యాన్ని ప్రశ్నించిన పండుగ సాయన్నను హతమార్చినప్పటికీ ఆయన చూపిన పోరాట మార్గం, ధైర్యం ప్రజల్లో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు,పండుగ సాయన్న చరిత్రను మరుగున పడేయాలని ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఆయన వీరగాథను పేద ప్రజలు తరతరాలుగా జానపద పాటల రూపంలో పాడుకుంటూ గుర్తు చేసుకుంటూ వస్తున్నారని అన్నారు. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన పండుగ సాయన్నకు తగిన గుర్తింపు ఇంకా పూర్తిస్థాయిలో లభించలేదని, ఆయన చరిత్రను భావితరాలకు అందించే విధంగా ప్రభుత్వం మరింత కృషి చేయాలని కోరారు, పండుగ సాయన్న ఆశయాలు పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమం లో రాష్ట ముదిరాజ్ అధ్యక్షులు, చెన్న రాములు, సర్పంచ్ బోడి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్, గోపాల్,మాజీ ఎంపీపీ నర్సింగ్ బన్ సింగ్, మాజీ సర్పంచ్ భగవంతు, కూర వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మాటూరి హనుమంతు, ఆశప్ప,గ్రామ ముదిరాజ్ యువకులు, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు, వర్డ్ మెంబెర్స్,తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాలో 150 ఉద్యోగాలకు వేలల్లో అభ్యర్థులు..

# సరూర్‌నగర్ స్టేడియంలో తోపులాట..



**హైద్రాబాద్ :** హైదరాబాద్‌లో కొద్దిపాటి ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏ స్థాయిలో ఎదురుచూస్తున్నారో చెప్పేందుకు సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన ఘటనే నిదర్శనం. 'హైడ్రా' ప్రకటించిన 150 పోస్టుల కోసం వేలాది మంది యువత తరలిరావడంతో తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. హైడ్రా విభాగంలో 100 డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్లు, 50 హెవీ వెహికల్ డ్రైవర్ల పోస్టుల భర్తీకి అధికారులు ప్రకటన విడుదల చేశారు. దీని కోసం ఆగస్టు 8, 9 తేదీల్లో సరూర్‌నగర్ స్టేడియంలో ఉదయం 5 గంటల నుంచి ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 800 మీటర్ల పరుగు, 100 మీటర్ల స్ప్రింట్, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి ఈవెంట్లలో అర్హత సాధించాలని సూచించారు. అయితే, ప్రకటించిన పోస్టుల కంటే కొన్ని వందల రెట్లు ఎక్కువగా నిరుద్యోగులు ఇవాళ తెల్లవారుజామునకే స్టేడియం వద్దకు చేరుకున్నారు. లోపలికి వెళ్లే క్రమంలో ఒకరినొకరు తోసుకోవడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఈ క్రమంలో జరిగిన తోపులాటతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి, గుంపును చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ తోపులాటకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కేవలం 150 ఉద్యోగాలకే ఈ స్థాయిలో పోటీ ఉందంటే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## హైకోర్టు మళ్లీ చివాట్లు

హైదరాబాద్ నగరాన్ని వరద ముప్పు నుంచి కాపాడటానికి, చెరువులను ఆక్రమణదారుల నుంచి విముక్తి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో 'హైడ్రా' (ఊజఆఖీం) వ్యవస్థను ఏర్పాటు చేసింది. రంగంలోకి దిగిన తొలి రోజుల్లోనే అనేక అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తూ సంచలనం సృష్టించిన ఈ సంస్థ, ప్రస్తుతం ఒక కీలకమైన న్యాయపోరాటాన్ని ఎదుర్కొంటోంది. సల్కం చెరువు పరిధిలోని ఆక్రమణలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరగడంతో తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసింది.నగరంలోని సల్కం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఈఖఒ), బఫర్ జోన్ పరిధిలో శాశ్వత నిర్మాణాలు వెలిశాయనేది ప్రధాన వివాదం. ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి చెందిన విద్యాసంస్థలు ఇక్కడ అక్రమంగా భవనాలు నిర్మించాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. శాటిలైట్ చిత్రాలు, రెవెన్యూ రికార్డులను ఆధారంగా చూపుతూ, ఈ ఆక్రమణల వల్ల వర్షాకాలంలో సమీప ప్రాంతాలన్నీ జలమయమవుతున్నాయని వాదించారు. చెరువు ఉనికికే ప్రమాదం ఏర్పడినప్పటికీ, సంబంధిత యంత్రాంగం ఉపేక్ష వహిస్తోందని కోర్టులో పేర్కొన్నారు.గతంలోనే ఈ అంశంపై విచారణ జరిపిన ధర్మాసనం, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అయితే ఆదేశాలు వెలువడి నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. న్యాయస్థాన ఉత్తర్వులను అమలు చేయకపోవడాన్ని కోర్టు ధిక్కరణగా భావిస్తూ, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, రెవెన్యూ, నీటిపారుదల, విద్యాశాఖల ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసింది.ఈ వ్యవహారంలో బాధ్యులైన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తమ సమాధానాలను కౌంటర్ అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది. అధికారులు ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే, కోర్టు ధిక్కరణ చట్టం-1971 ప్రకారం సివిల్ లేదా క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.హైడ్రా ప్రారంభమైనప్పటి నుంచి అనేక ప్రాంతాల్లో సామాన్యుల ఇళ్లు, చిన్న తరహా వ్యాపార సముదాయాలపై బుల్డోజర్లు నడిచాయనే విమర్శలు ఉన్నాయి. అయితే రాజకీయ ప్రాబల్యం, పలుకుబడి ఉన్న బడా సంస్థలు, విద్యాసంస్థల జోలికి వెళ్లేసరికి ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని, ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానులేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు యంత్రాంగంపై పడింది.హైకోర్టు తీసుకున్న ఈ కఠిన నిర్ణయం తెలంగాణ పరిపాలనా వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే హైడ్రా బాధ్యతల నుంచి రంగనాథ్ ను తప్పించాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పుడు మరింత కఠిన ఆదేశాలిచ్చింది. తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలంటే ఈ న్యాయపరమైన సవాలును హైడ్రా ఎలా ఎదుర్కొంటుంది? విపక్షాల ఆరోపణలకు చెక్ పెడుతూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

## భవనంపై జారిపడి కార్మికుడు మృతి

**ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా పోచారం జోడిమెట్ల హరి హర కన్స్ట్రక్షన్ లో విషాదం జరిగింది మధ్యప్రదేశ్ కు చెందిన వినోద్ కుమార్( 37) భవన కార్మికుడు 15వ అంతస్తులో పెయింట్ వేస్తుండగా భవనం పైనుంచి ప్రమాదవశాత్తు శనివారం కిందపడి మృతి చెందాడు తోటి భవన కార్మికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోచారం ఐటీ కారిడాల్ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు

## హనుమాన్ టెంపుల్‌లో నూతన రూమ్ నిర్మాణం..

### దాతలు ముందుకు రావాలని భక్తుల కోరిక..

**జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ హనుమాన్ టెంపుల్×లో భక్తుల సౌకర్యార్థం కొత్త రూమ్ నిర్మాణం చేపడుతున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతి సంవత్సరం జరిగే సామూహిక గణేష్ నవరాత్రులు మరియు దుర్గామాత నవరాత్రుల వేడుకల సమయంలో భక్తులకు, పూజా సామాగ్రి నిల్వకు స్థలం సరిపోవడం లేదు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో నూతన గది కట్టే పనులు ప్రారంభించారు. ఈ నిర్మాణ పనులతో పాటు ఆలయ అభివృద్ధి కొరకు కూడా నిధులు అవసరం ఉన్నాయి. కావున దాతలు, భక్తులు, స్థానికులు ముందుకు వచ్చి గుడి అభివృద్ధికి విరాళాలు అందించాలని గణేష్ నగర్ భక్తులు కోరుకుంటున్నారు.

## కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం ట్రస్ట్ ఆద్వర్యంలో ఏ ఎస్ ఐకి సత్కారం

**చొప్పదండి :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు పుణ్య క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న కొండగట్టు ఓట్ పోస్ట్ ఇంచార్జ్ ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ ను సేవా గుణం గుర్తించి గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధాన సత్రం ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ కోల రాజేశం గౌడ్, గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ళపెల్లి లింగయ్య గౌడ్ లు శనివారం సత్కరించారు.వివరాల్లోకి వెలితే ఆరెపల్లికి చెందిన గౌడ కుటుంబం గుర్రం తిరుపతి గౌడ్ లక్ష్మి అనే దంపతులు గత మూడు సంవత్సరాలనుండి ఆర్థిక పరిస్థితి బాగా లేక కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో బిక్షాటన చేస్తూ జీవిస్తున్నారు. వారి కుమారుడు రాజేష్ తంగళ్ళపెల్లి గ్రామంలో 10 వ తరగతి చదువుతూ మధ్యలో మానేసి వచ్చి కొండగట్టులో తన తల్లి తండ్రులతో ఉంటు పలు దుకాణాలలో పని చేస్తు ఉంటున్నాడు. వారి పరిస్థితి తెలుసుకొని ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ తంగళ్ళ పెల్లి హైస్కూల్ నుండి రాజేష్ కు సంబందించిన సర్టిఫికెట్లు తెప్పించి ఆరెపెల్లిలోని ప్రభుత్వ హైస్కూల్ లో అడ్మీషన్ ఇప్పించారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సైన్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ లో అడ్మీషన్ ఇప్పించి రాజేష్ గౌడ్ అనే అబ్బాయికి మూడు జతల డ్రెస్ లు వేయి రూపాయలు నగదు ఖర్చులకు ఇచ్చి ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ ప్రోత్సహించి తన సేవా దృక్పథం చాటుకున్నందుకు సత్కరించి అభినందించడం జరిగిందని గౌడ నిత్యాన్నధాన సత్రం ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ తెలిపారు..

## మోకాలి చికిత్స కోసం రూ.75 వేల ఎల్ ఓ సి అందజేత

**కమాన్ పూర్ (ముత్తారం )** తెలంగాణ రాష్ట్ర ఐటీ ఒ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముత్తారం మండల కేంద్రానికి చెందిన గుర్రం వరలక్ష్మి కి రూ.75,000 ఎల్ వో సి మంజూరు చేయించారు.గుర్రం వరలక్ష్మి కిమోకాలి చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.75 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ ఓ సి పత్రాన్ని మంత్రి సహాయకులు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గుర్రం వరలక్ష్మి కుటుంబ సభ్యులకు అందించారు.

## మద్యం ధరల పెంపు

**హైద్రాబాద్ :** మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. బడ్జెట్, మిడ్-రేంజ్, ప్రీమియం సహా అన్ని రకాల బ్రాండ్ల ధరలను పెంచేందుకు కసరత్తు చేస్తోంది. దీనిపై ఏర్పాటు చేసిన సబ్-కమిటీ, సవరించిన ఎంఆర్‌పీ ధరలతో కూడిన నివేదికను గురువారం ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన తర్వాత ఎక్సైజ్ శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది. ఆగస్టు 15 తర్వాత ఎప్పుడైనా కొత్త ధరలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.రాష్ట్రంలో చివరిసారిగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో మద్యం ధరలను సవరించారు. నిబంధనల ప్రకారం ప్రతి రెండేళ్లకోసారి ధరలను సమీక్షించాల్సి ఉన్నప్పటికీ, గత మూడేళ్లుగా పెంపుదల లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని మద్యం తయారీ సంస్థలు (డిస్టిలరీలు) ప్రభుత్వానికి విన్నవించాయి. ముడిసరుకుల ధరలు, రవాణా ఛార్జీలు, సిబ్బంది జీతాలు, పన్నుల భారం గణనీయంగా పెరిగిందని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 'ధరల నిర్ణయ కమిటీ'ని ఏర్పాటు చేసి, డిస్టిలరీల ప్రతినిధులతో చర్చలు జరిపింది. పెరిగిన వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని కమిటీ ఈ నివేదికను రూపొందించింది.ప్రస్తుత పరిస్థితుల్లో 10 నుంచి 15 శాతం వరకు ధరలు పెంచాలని డిస్టిలరీలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ధరల పెంపు విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. మద్యం ధరలను భారీగా పెంచితే, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల నుంచి మద్యం అక్రమ రవాణా పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. దీనివల్ల రాష్ట్ర ఆదాయానికి గండి పడుతుంది. అందుకే, పొరుగు రాష్ట్రాల్లోని ధరలతో పోల్చి చూసిన తర్వాతే పెంపుదల శాతాన్ని ఖరారు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. సబ్-కమిటీ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరలోనే ప్రభుత్వం తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది.

## బోనాల పండుగ మద్యం అమ్మకాలపై నిఘా



**హైద్రాబాద్ :** బోనాల పండుగ సందర్భంగా మందుబాబులకు పోలీసులు బ్యాడ్ న్యూస్ చెప్పారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశంతో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నగరంలో మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 9న జరగనున్న బోనాల ఉత్సవాల నేపథ్యంలో హైదరాబాద్, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నిర్దేశిత సమయాల్లో వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్లను మూసివేయనున్నారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నగరంలో జోన్ల వారీగా ఆంక్షలు అమలులో ఉంటాయి. ముఖ్యంగా చార్మినార్ జోన్‌లో ఆగస్టు 9 ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 11 ఉదయం 10 గంటల వరకు (48 గంటలు) మద్యం దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్‌లు పూర్తిగా మూసివేయనున్నారు. రాజేంద్రనగర్, గోల్కొండ జోన్లలో ఆగస్టు 9 ఉదయం 10 గంటల నుంచి మరుసటి రోజు (ఆగస్టు 10) ఉదయం 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి. అయితే, స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బుల్లోని బార్లకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చారు.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కూకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఇక, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆగస్టు 9 ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 10 ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు.బోనాల పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మూడు కమిషనరేట్ల పోలీసులు స్పష్టం చేశారు. పండుగ వేళ వేల సంఖ్యలో భక్తులు, ప్రజలు రోడ్లపైకి వస్తారని, వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ఆంక్షలు విధించామని తెలిపారు. ప్రజలు నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.